ANDHRA JYOTI, VIJAYAWADA. Regd. No. H. 543

ఉదయం ★★★ Telephone: 74212, 74343

ఆంధ్రజ్యోతి
పచిత్ర వారపత్రిక
★
మీ కుటుంబానికి ఉత్తమ కాలక్షేప సాధనం!
వారం వారం తప్పక చదవండి.
★
వెల : 50 పైసలు

ఆంధ్రజ్యోతి

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

చందా రేట్లు

	ఏజెంట్‌ద్వారా	పోస్టుద్వారా
	ప.పై.	ప.పై.
ఒక మాసానికి	4-88	5-60
మూడు మాసాలకు	14-50	16-50
ఆరు మాసాలకు	29-00	33-00
సంవత్సరానికి	58-00	66-00

సర్క్యులేషన్ మేనేజర్.
"ఆంధ్రజ్యోతి" పో. బా. నెం. 712 - విజయవాడ - 10.

122776

సంపుటి 13 : : సంచిక 264 | విజయవాడ, ఏప్రిల్ 6, 1973 శుక్రవారం | 6 పేజీలు : : 16 పైసలు

"ఆంధ్ర సమస్యకు పరిష్కారం కనుగొనవలసిందిగా ఎవరూ కోరలేదు"

హైదరాబాద్‌లో శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి ప్రకటన

మాజీ ముఖ్యమంత్రితో ఉభయప్రాంతాల వేర్పాటువాద, సమైక్యవాద నాయకుల చర్చలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, ఏప్రిల్ 5—

ఆంధ్ర సమస్యకు పరిష్కారం కనుగొనడానికి తనను ప్రధాని పంపినట్టు వచ్చిన వార్తలను మాజీ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి త్రోసి పుచ్చారు.

శ్రీ బ్రహ్మానందరెడ్డి నిన్న సాయంత్రం ఆ తర్వాత విలేకరులు అడిగిన ప్రశ్న ఇక్కడకు వచ్చారు. ఆయన నేను ఒక విలేకరి అడిగిన ప్రశ్నకు ఈ క్రింది సమాధానం చెప్పారు:

"నన్ను ఇక్కడకు పరిష్కారంకోసం ఎవరూ పంపలేదు. నాకు ఎవరూ పరిష్కారం సూచించలేదు. నేను సొంతంగా ఎట్టి పరిష్కారం తీసుకొనిరాలేదు."

"ఒక బాధ్యతగల పౌరుడిగా తెలుగుభాష మాట్లాడే ప్రజల సంక్షేమంపట్ల నాకు ఆసక్తి వుంటుంది. అందువల్ల నాకు నేను గానే ఇక్కడకు వచ్చాను" అని ఆయన చెప్పారు.

వివిధ వర్గాలకు చెందినవారి అభిప్రాయాలను తాను సేకరించనని ఆయన అన్నారు. అయితే తన దర్శనాలకు ఒకవర్గం ప్రాతిపదికలాంటిది వుండదని శ్రీ బ్రహ్మానందరెడ్డి స్పష్టంచేశారు.

ఆంధ్ర సమస్యకు మీరేదైనా పరిష్కారం ఆలోచించారా అని ప్రశ్నించగా తాను ఒక పరిష్కారం సూచించే సమస్య లేదని. వ్యక్తిగతంగా పరిష్కారానికి వచ్చినందువల్ల ఫలితమూ లేదని ఆయన సమాధానం చెప్పారు.

"నాయకులు ప్రజల శ్రేయస్సును దృష్టిలో వుంచుకొని న్యాయమైన, శాశ్వతమైన పరిష్కారం కనుగొనడం అవసరం" అని మాజీ ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

బాలామంది మీ సలహా, సైదెన్సుకోసం ఎదురుచూస్తున్నారని ఒక విలేకరి ప్రశ్నించగా వారికి తాను కృతజ్ఞుడనని అన్నారు. అయితే, ప్రజల శ్రేయస్సుకు అనుగుణంగా పరిష్కారం కనుగొనవలసినది నాయకులేనని ఆయన పునరుద్ఘాటించారు.

అనిపిస్తే తిరిగి వెళ్ళినప్పుడు ప్రస్తుత సమస్య పరిష్కారానికి కొనవలసినవర్గాల గురించి ప్రధానికి వివరించాలనని ఆయన సన్నిహిత వర్గాలవారు చెబుతున్నారు.

శ్రీ బ్రహ్మానందరెడ్డి ఉగాది శుభాకాంక్షలు

ఆంధ్రప్రదేశ్ ప్రజలకు చెప్పే రోజులు గతించాయని తాను అభిప్రాయపడుతున్నట్టు మాజీ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నిన్న ఇక్కడ చెప్పారు.

ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలియజేస్తూ కొత్త సంవత్సరం ఆంధ్రులకు శుభదాయకంగా వుండగలదన్న విశ్వాసాన్ని వ్యక్తం చేశారు.

శ్రీ రెడ్డి ఎత్తికలవారితో మాట్లాడుతూ రావు కూడా వున్నారు.

ఆంధ్ర ఎన్. జి. ఓ. లు సమ్మెను విరమించవలసినదిగా ఆంధ్ర ప్రాంతం విద్యార్థులకు శ్రీ బ్రహ్మానందరెడ్డి విజ్ఞప్తి చేశారు.

శ్రీ బ్రహ్మానందరెడ్డిని కలవడమన్న వారిలో మాజీ ఆర్థిక మంత్రి శ్రీ భావంతం వారు కూడా వున్నారు.

ఉష్ణోగ్రత

విజయవాడ, ఏప్రిల్ 5— విజయవాడలో నేటి గరిష్ఠ ఉష్ణోగ్రత: 101.5 ఫారిన్ హైట్ డిగ్రీలు.

హైదరాబాద్, సికింద్రాబాద్ జంట నగరాలలో నేటి గరిష్ఠ ఉష్ణోగ్రత: 100.4 ఫారిన్ హైట్ డిగ్రీలు.

విద్యార్థుల సమ్మె విరమణ: తొమ్మిది నుంచి అమలుకు నిర్ణయం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

గుంటూరు, ఏప్రిల్ 5— గత నాలుగు నెలలుగా మహాఉగ్రంగా చేస్తున్న సమ్మెను ఈనెల 9వ తేదీ నుంచి విరమించాలని నేడిక్కడి సమావేశమైన ఆంధ్ర, రాయలసీమ విశ్వవిద్యాలయ విద్యార్థుల సమస్యలు తీర్మానించింది.

ప్రత్యేకాంధ్రకొరకు ఉద్యమం కొనసాగించాలని, ప్రస్తుతం ఈ విద్యా సంవత్సరం కాపాడుకోడానికి కాలేజీలకు హాజరవవలసినవారు సమ్మెలో దిగి ప్రారంభించాలని సమావేశం తీర్మానించింది.

ప్రత్యేకాంధ్రోద్యమాన్ని గౌరవిస్తూ మన కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ శంకరదయాళ్ శర్మ అభిప్రాయం వెలుబుచ్చారని. ప్రత్యేక ప్రాయం తెలియజేసే ప్రధానంకూడా అయినే ప్రకటించాలని సమావేశం కోరింది.

సమ్మెకు శ్రీ వి.బి. అగస్టిన్ అధ్యక్షత వహించారు.

అరు గంటలు సాగిన చర్చలలో సమావేశానికి 50 మంది విద్యార్థి నాయకులు ప్రసంగించారు.

విద్యార్థి నాయకుల ప్రతినిధివర్గం శ్రీ పరిన్ వద్దకు వెళ్ళినపుడు అయన రిటైర్డ్ స్కాలర్ షిప్పుల పునరుద్ధరణ, పరీక్షలు, విద్యా విషయాలపై చర్చలు జరిపారని. అయిన సంతృప్తికరమైన సమాధానమిచ్చారని ఆగస్టిన్, వి. టి. ఎం. ప్రసాద్, ఎం. వెంకయ్యనాయుడు తమ ప్రసంగంలో తెలిపారు.

విద్యార్థులపై క్రిమినల్ కేసుల విషయం కూడా పరిశీలిస్తామని అయిన హామీ ఇచ్చినట్టు వారు చెప్పారు.

శ్రీయుతులు జె. హరిబాబు, సత్యమూర్తి, జి. విజయకుమార్, పి.హెచ్. కమలాకర్‌రావు, కుమారి కె. రాజేశ్వరి, గీత, సమత కూడా ప్రసంగించారు.

కొందరు నాయకులు విజయవాడ సమావేశంలో తాము ప్రత్యేకాంధ్ర నారించే వరకు తరగతులకు వెళ్ళరాదని చెప్పారు. ఇవుడు తరగతులకు వెళితే హాస్యాస్పదంగా వుంటుందని వ్యాఖ్యానించారు.

దీర్ఘకాల పోరాటానికి అయుత్తం కావాలన్న, డాక్టర్లు, ఇంజినీర్లు, ఎన్. డి. ఖ. లు అందరూ సమ్మె విరమించినపుడు మనం మాత్రం విరమించకపోవడం మంచిదికాదని మరి కొందరు నాయకులు అన్నారు.

విద్యార్థులు మాత్రం ఎన్ని రోజులు పోరాటం కొనసాగించి తీరాలని తీర్మానం చేయాలని వారన్నారు.

రాజకీయ నాయకులు ఎవరు మధ్యలో వచ్చి వేళారని కొందరు విద్యార్థి నాయకులు అభిప్రాయపడ్డారు.

మరిన్ని ఎత్తుగడల దృష్ట్యా, ప్రస్తుతానికి సమ్మెను విరమించాలని కొత్త విధానంతో పోరాటం కొనసాగించాలని కొందరు విద్యార్థి నాయకులు సూచించారు.

సమ్మెకు మొత్తం 400 మంది విద్యార్థి ప్రతినిధులు 12 జిల్లాల నుంచి హాజరయ్యారు.

కొత్త రాదసి పరిశోధన కేంద్రం

మాస్కో, ఏప్రిల్ 5— సోవియట్ యూనియన్ మరో "సాల్యూట్"అనే రోదసి పరిశోధనాలయాన్ని విజయవంతంగా కక్ష్యలోకి ప్రవేశపెట్టింది. "అంటే" వాళ్ళు [illegible]

ఈ తేదీన [illegible] ప్రయోగశాలను [illegible] మాస్కోలో [illegible] యూనియన్ [illegible] ఈ ప్రయోగాన్ని నిర్వహించింది.

కాస్మోనాట్లు [illegible] రోదసిలో [illegible] "అంటే" వాళ్ళు [illegible]

అలిఘర్ యూనివర్సిటీ మూసివేత

అలిఘర్, ఏప్రిల్ 5— నేడు అలిఘర్ ముస్లిం యూనివర్సిటీని నిరవధికంగా మూసివేశారు.

అలిఘర్ ముస్లిం యూనివర్సిటీ వట్టాపికి వ్యతిరేకంగా విద్యార్థి సంఘం చాలకాలంగా జరుపుతున్న ఆందోళన కారణంగా అధికారులు ఈ చర్య తీసుకున్నారు. డిసెంబర్ మొదటివారం తర్వాత తరగతులలో చాలా భాగం అసలు జరగనేలేదు. మొదటి సెమెస్టర్ పరీక్షలు ఇంకా పూర్తికాలేదు.

వైస్-ఛాన్సలర్ శ్రీ అబ్దుల్ అలీమ్ వేడిక్కడి ఒక ప్రకటనచేస్తూ, ఇట్టి విపరీత పరిణామాన్ని నివారించడానికి తాను ఎంతగానో ప్రయత్నించినప్పటికీ, విద్యార్థులు, వారి రక్షకులు ఆత్మపరిశోధన చేసికొని, ప్రశాంత వాతావరణం నెలకొనడానికి తోడ్పడగలరన్న విశ్వాసంతో విశ్వవిద్యాలయాన్ని మూసివేయడం వాంఛనీయమని తాము అభిప్రాయపడినట్టు తెలియజేశారు.

వాస్తవానికి ఒక విద్యా సంవత్సరాన్ని కోల్పోవడం జరిగింది మొదటి సెమెస్టర్ పరీక్షలను ఒక కక్షగా ఏర్పరంగానైనా పూర్తి చేసినప్పటికీ, రెండవ సెమెస్టర్‌కు క్రమబద్ధంగా తరగతులు నిర్వహించడానికి కావలసినంత వ్యవధి లేదని ఆయన ప్రకటించారు.

పాకిస్తాన్‌కు లొంగిపోయిన 12 మంది భారతీయ యుద్ధ ఖైదీల కాల్చివేత

లోకసభలో విదేశాంగ మంత్రి వెల్లడి

అంతర్జాతీయ రెడ్‌క్రాస్ సంఘంద్వారా పంపిన నివేదనలకు రావల్పిండినుంచి సమాధానంలేదని వివరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 5—

ఇండో-పాక్ యుద్ధంలోపశ్చిమరంగంలో పాకిస్తాన్‌కు లొంగిపోయిన 12 మంది భారతీయ సైనికులను పాకిస్తాన్ సైన్యం కాల్చివేసింది.

ఈ విషయాన్ని నేడు లోకసభలో శ్రీ పూర్ణచంద్రవర్మ, శ్రీ ఎస్. ఆర్. సావంత్ ప్రశ్నలకు సమాధానంగా విదేశాంగ మంత్రి శ్రీ స్వర్ణసింగ్ వెల్లడించారు.

భారత సైనికులు లొంగిపోయిన తర్వాత వారిని పాకిస్తాన్ సైనికులు కాల్చివేసిన విషయం భారత ప్రభుత్వానికి పాకిస్తాన్‌లోని భారత యుద్ధ ఖైదీల ఇండియా వచ్చిన తర్వాత తెలిసినదని శ్రీ స్వర్ణసింగ్ వివరించారు.

భారతీయ సైనికులపట్ల పాకిస్తాన్ అమానుష చర్యకు అంతర్జాతీయ రెడ్‌క్రాస్ సంఘం ద్వారా పాకిస్తాన్‌కు ఇండియా నిరసన తెలియజేసింది. అయితే ఇంతవరకు పాకిస్తాన్ నుంచి సమాధానం రాలేదని కూడా అయన వెల్లడించారు.

1971 డిసెంబర్‌లో ఢాకా తెలియని రెండువేలమంది ఖైదీలు పేర్లను అంతర్జాతీయ రెడ్‌క్రాస్ సంఘానికి సమర్పించినట్టు అంతకుముందు శ్రీ పూర్ణచంద్ర వర్మ చెప్పారు.

అయితే 1972 మార్చి, ఏప్రిల్ నెలలలో ఇచ్చిన జాబితాలో 1800 మంది ఢాకా మాత్రమే తెలియడంలేదని అయనఅన్నారు. ఆ తర్వాత దాదాపు 600 మంది ఖైదీలను మాత్రమే పాకిస్తాన్ స్వదేశం పంపినట్టు ఆయన చెప్పారు. పాకిస్తాన్ చాలామంది భారతీయ యుద్ధ ఖైదీలను కాల్చివేసినదా? అని అయన ప్రశ్నించారు.

శ్రీ సావంత్ అడిగిన అనుబంధ ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ భారతీయ యుద్ధ ఖైదీలను పాకిస్తాన్ కాల్చివేసినదని, కొన్ని సాక్ష్యాలు సేకరించడానికి వారిని వారి హింసలు పెట్టారని తెలియజేశారు.

శ్రీ పి. సి. వర్మ ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ పాకిస్తానీ శిబిరాలలో భారతీయ ఖైదీల పట్ల అమర్యాదగా ప్రవర్తించినందుకు నిరసన తెలియజేయడం జరిగిందని అయన పేర్కొన్నారు.

యుద్ధ ఖైదీల సమస్యను రెండు దేశాలు చర్చించినప్పుడు ఈ విషయాన్ని పాకిస్తాన్ దృష్టికి తీసుకొని వెళ్ళగలమని శ్రీ స్వర్ణసింగ్ పేర్కొన్నారు.

పాకిస్తాన్ యుద్ధ ఖైదీల సమస్య

లోకసభలో మంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 5— పాకిస్తాన్ యుద్ధఖైదీల సమస్యపై మన్నన రీత్యా నెరపగలమని అమెరికా సూచించినట్టుగా ప్రత్యేక దూత ముహమ్మద్ సాదాచేసిన ప్రకటనను ప్రభుత్వం గమనించినదని అయన చెప్పారు.

ఇరుదేశాలు తొక్కిసలాటలేకుండా రెండు దేశాలు చర్చల ద్వారా తమ సమస్యలను పరిష్కరించుకొనగలమని ప్రభుత్వం విశ్వసిస్తున్నట్టు మరొక ప్రశ్నకు విదేశాంగ మంత్రి లిఖితపూర్వకంగా సమాధానమిచ్చారు.

ప్రధాని ఇందిరతో శ్రీ అంజయ్య భేటీ

రాష్ట్రంలోరాయితీయు పరిస్థితిపై మెమొరాండం సమర్పణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 5— తెలంగాణ ప్రాంతీయ కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షుడు శ్రీ టి. అంజయ్య, ఆంధ్రప్రదేశ్ ఐ. ఎన్. టి. యు. సి. అధ్యక్షుడు శ్రీ టి. గోవిందసింగ్‌లు నిన్న ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీని కలుసుకొని రాష్ట్రంలో రాజకీయ పరిస్థితిపై ఒక మెమొరాండం సమర్పించారు.

ఐ. ఎన్. టి. యు. సి. ఇటీవల సమావేశమై సమైక్యరాష్ట్రం కొనసాగాలని ఏకగ్రీవంగా తీర్మానించింది.

ఆంధ్రప్రదేశ్‌లో నిరుద్యోగ సమస్య పరిష్కారానికి మూడువందల కోట్ల రూపాయల మేరకు కేంద్రం సహాయం చేయాలని ఆ మెమొరాండంలో కోరారు.

దీనివల్ల పేద్యవంతులైన ప్రజలలో అసంతృప్తి తగ్గగలదనికూడా ఆ మెమొరాండంలో పేర్కొన్నారు.

ప్రధాని ఇందిరా గాంధీతో శ్రీ పెండేకంటి చర్చలు

ప్రజల సమైక్య రాష్ట్రాన్ని కోరుతున్నట్టు వివరణ

వేర్పాటువాదులు ఏర్పాటుచేసే కొత్త పార్టీపట్ల ఎవరికీ ఆసక్తి లేనరావడంలేదని ప్రకటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 5— ఆంధ్రప్రదేశ్‌కు చెందిన సి. పి. ఐ. కాంగ్రెస్ ఎం.పి. శ్రీ పెండేకంటి వెంకటసుబ్బయ్య నేడు ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీతో చర్చలు జరిపారు.

ఇటీవల కర్నూలులోను, రాయలసీమ ఇతర ప్రాంతాలలోను ఏర్పడిన పరిస్థితిగురించి ప్రధానికి వివరించారు.

రాష్ట్రంలో సాధారణ పరిస్థితి నెలకొన్నదని, దుర్భిక్ష సహాయ కార్యక్రమాలు, అభివృద్ధి పథకాలవంటి అన్ని సమస్యల గురించి ప్రజలు ఆందోళన చెందుతున్నారని అయిన అన్నారు.

సమైక్య రాష్ట్రంలోనే తమ ప్రయోజనాలు కాపాడబడేటం సాధ్యమని వారు అభిప్రాయపడుతున్నట్టు శ్రీ పెండేకంటి చెప్పారు.

వేర్పాటువాదులు ఏర్పాటు చేసిన కొత్త పార్టీ కాంగ్రెసు లెజిస్లేచర్లలోను, ప్రజలలోను ఆసక్తి కలుగజేయలేకపోయినదని కూడా అయిన చెప్పారు.

శ్రీశైలం జలవిద్యుత్ పథకంవంటి అభివృద్ధి పథకాలను సత్వరమే అమలుజరపాలని ప్రధానిని శ్రీ వెంకటసుబ్బయ్య కోరారు.

రాయలసీమ ప్రాంతంలో తుంగభద్ర-పెన్నా కాల్వ జలాల ఎడమటేపు ఫోర్షా కమిటీ నివేదికనుకూడా సత్వరమే అమలు జరపాలని శ్రీ పెండేకంటి కోరారు.

ఈ పథకాలను ఎవరికీతో సంబంధం లేకుండా కేంద్ర ప్రభుత్వం సహాయం చేయాలని కూడా అయిన సూచించారు.

రాయలసీమ అభివృద్ధి సమస్యను ప్లానింగ్ కమిషన్ పరిశీలిస్తున్నట్టు శ్రీమతి గాంధి చెప్పారని తెలుస్తున్నది.

శ్రీ పి. ఎన్. ధార్‌తో మొయినిహన్ భేటీ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 5— ఇండియాలో అమెరికా రాయబారి డానియల్ పి. మొయినిహన్ నిన్న ప్రధాని కార్యదర్శి శ్రీ పి. ఎన్. ధార్‌ను కలుసుకున్నారు.

గత కొద్ది రోజులుగా ధార్‌ను అమెరికా రాయబారి కలుసుకోవడం ఇది రెండవ సారి.

శ్రీ ధార్‌ను అయిన ఎందుకు కలుసుకున్నారో తెలియరాలేదు కాని కెన్నెత్ కౌండా విస్కాన్సిన్ రాక సందర్భంలో అయిన కలుసుకున్నట్టు అభిప్రాయపడుతున్నారు.

అరగంటపాటు.

మారిన పరిస్థితుల దృష్ట్యా, ప్రస్తుతానికి సమావేశంగా కొత్త విధానంతో పోరాటం కొనసాగించాలని కొందరు విద్యార్థి నాయకులు సూచించారు.

సమ్మెకు మొత్తం 400 మంది విద్యార్థి ప్రతినిధులు 12 జిల్లాల నుంచి హాజరయ్యారు.

సిక్కింలో ప్రభుత్వం వ్యతిరేక ప్రదర్శనలు

పరిస్థితిని స్వయంగా పరిశీలించడానికి ఇండియా ఉద్యోగి శ్రీ అవతార్ సింగ్ గాంగ్‌టక్ రాక

గాంగ్‌టక్, ఏప్రిల్ 5—సిక్కించోగ్యాల్. అభ్యర్థనను పురస్కరించుకొని భారత విదేశాంగ శాఖలో కార్యదర్శి శ్రీ అవతార్ సింగ్ నిన్న ఇక్కడకు వచ్చారు.

సిక్కిం ఎన్నికల వ్యవస్థలో మార్పులు చేయాలని, జనతా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కె. సి. ప్రధాన్‌ను విడుదల చేయాలని కోరుతూ సిక్కింలో గత వారంరోజులుగా ఆందోళన జరుగుతున్నది. ఈ ఆందోళన దౌర్జన్యహింసం దాల్చడంతో దాన్ని అదుపులో పెట్టడానికి తోడ్పడవలసిందిగా సిక్కించోగ్యాల్ భారత ప్రభుత్వాన్ని అభ్యర్థించారు. ఈ అభ్యర్థనను పురస్కరించుకొని భారత ప్రభుత్వం విదేశాంగశాఖలో కార్యదర్శి అవతార్ సింగ్‌ను ఇక్కడకు పంపింది.

ఆందోళన సిక్కింలోని పట్టణాలకు పల్లెలకుకూడా వ్యాపించింది. నిన్న ఇక్కడ ఆందోళనకారులపై పోలీసులు రెండు సందర్భాలలో దాష్పాయువు ప్రయోగించి కాల్పులు జరిపారు.

చోగ్యాల్ జన్మదినోత్సవాలరద్దు

ఈ ఆందోళనవ్యాప్తి నేటినుంచి రెండు రోజులపాటు జరగవలసిన చోగ్యాల్ జన్మదినోత్సవాన్ని రద్దుచేశారు.

కాల్పులలో ఎనిమిదిమందికి గాయాలు

నిన్న జరిగిన పోలీసుకాల్పులలో ఎనిమిది మంది గాయపడ్డారు. గాయపడిన వారందరినీ ఆస్పత్రిలో చేర్చారు. నిన్న సాయంత్రం కాల్పులలో నష్టాల గురించి తెలియరాలేదు.

ప్రభుత్వాన్ని కూల్చడానికి విధంగా ప్రవర్తించాడన్న ఆరోపణపై శ్రీ కె.సి. ప్రధాన్‌ను మార్చి 27వ తేదీన పోలీసులు అరెస్టు చేశారు.

రాజకీయ పరిస్థితిపై చోగ్యాల్ వ్యవహరిస్తున్న తీరు వల్ల సిక్కింలో తీవ్ర అసంతృప్తి ప్రబలింది.

సిక్కింలో పరిస్థితిని శ్రీ అవతార్ సింగ్ అంచనావేసే, సిక్కిం ప్రభుత్వానికి ఏరకమైన సహాయం అవసరమో భారత ప్రభుత్వానికి సలహా ఇస్తారు.

సిక్కింలోని వివిధ ప్రాంతాలలో ప్రజలు 144 వ సెక్షన్‌ను ఉల్లంఘించడంతో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది.

రోడ్డుపై పెక్కుబోట్ల రాకపోకలకు అవరోధాలు కల్పించారు. ఉక్కు శస్త్రాలు ధరించిన పోలీసులు రోడ్లపై గస్తీ తిరుగుతున్నారు.

సిక్కిం నేషనల్ కాంగ్రెసు అధ్యక్షుడు కాజీలెందూప్ దోర్జి పత్రికలవారితో మాట్లాడుతూ సిక్కింలో శాంతిభద్రతల పరిస్థితి గురించి ఇండియన్ పొలిటికల్ అబ్జర్వర్ శ్రీ కె. ఎస్. దాస్‌పాయికి వివరించి, జోక్యంచేసుకోనవలసిందిగా విదేశాంగ మంత్రి శ్రీ స్వర్ణసింగ్‌కు చెప్పవలసిందిగా తాను కోరానని చెప్పారు.

ప్రదర్శనలు శాంతియుతంగా జరిగాయని ప్రభుత్వానికి, ఆందోళనకారులకు మధ్య మొన్న రాత్రి జరిగిన చర్చలు విఫలమైనాయి. ఎన్నికల వ్యవస్థలో మార్పులు, శ్రీ ప్రధాన్ విడుదల సమస్యపై ఎట్టి ఒప్పందం కుదరలేదు.

రాజకీయ పరిస్థితిపై చోగ్యాల్ వ్యవహరిస్తున్న తీరు వల్ల సిక్కింలో తీవ్ర అసంతృప్తి ప్రబలింది.

సిక్కిం ఎన్నికల వ్యవస్థలో మార్పులు చేయాలని, జనతా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కె. సి. ప్రధాన్‌ను విడుదల చేయాలని కోరుతూ సిక్కింలో గత వారంరోజులుగా ఆందోళన జరుగుతున్నది. ఈ ఆందోళన దౌర్జన్యహింసం దాల్చడంతో దాన్ని అదుపులో పెట్టడానికి తోడ్పడవలసిందిగా సిక్కించోగ్యాల్ భారత ప్రభుత్వాన్ని అభ్యర్థించారు. ఈ అభ్యర్థనను పురస్కరించుకొని భారత ప్రభుత్వం విదేశాంగశాఖలో కార్యదర్శి అవతార్ సింగ్‌ను ఇక్కడకు పంపింది.

ఆందోళన సిక్కింలోని పట్టణాలకు పల్లెలకుకూడా వ్యాపించింది. నిన్న ఇక్కడ ఆందోళనకారులపై పోలీసులు రెండు సందర్భాలలో దాష్పాయువు ప్రయోగించి కాల్పులు జరిపారు.

చోగ్యాల్ జన్మదినోత్సవాలరద్దు

ఈ ఆందోళనవ్యాప్తి నేటినుంచి రెండు రోజులపాటు జరగవలసిన చోగ్యాల్ జన్మదినోత్సవాన్ని రద్దుచేశారు.

కాల్పులలో ఎనిమిదిమందికి గాయాలు

నిన్న జరిగిన పోలీసుకాల్పులలో ఎనిమిది మంది గాయపడ్డారు. గాయపడిన వారందరినీ ఆస్పత్రిలో చేర్చారు. నిన్న సాయంత్రం కాల్పులలో నష్టాల గురించి తెలియరాలేదు.

కాంగ్రెసులోని పోరస్సు రద్దుకు అధిష్ఠానవర్గం యోచన

డాక్టర్ ఎస్. డి. శర్మ ఈ విషయాన్ని ఆయా నాయకులకు తెలియజేశారట

న్యూఢిల్లీ, ఏప్రిల్ 5— కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీలోని రెండు పోరమ్‌లు-సోషలిస్టు పోరమ్, నెహ్రూ స్టడీ పోరమ్‌లను రద్దుచేయాలని కాంగ్రెసు అధిష్ఠానవర్గం అభిప్రాయపడుతున్నది.

కాంగ్రెసు పార్టీ కేంద్ర పార్లమెంటరీ బోర్డు గత మంగళవారం సమావేశమై ఇటీవల వారంలో రెండు పోరాలమధ్య జరిగిన వాగ్వివాదాలను గురించి చర్చించింది.

కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీయే మరింత చురుకుగా పనిచేయాలని. అన్ని అంశాలను పార్లమెంటరీ బోర్డు చర్చించి పార్లమెంటరీ పార్టీలో ఏదేశాలు వున్నాయో అక్కడే పరిష్కరించుకోవాలని పార్లమెంటరీబోర్డు అభిప్రాయపడింది.

ఆ రెండు పోరమ్స్ ఆర్థికపరమైన తమకు కాముగా ఆ పోరాలను రద్దు చేయాలన్న ఆలోచనతో పార్లమెంటరీ బోర్డు లాంఛనంగా ఎట్టి నిర్ణయం చేయలేదని అధిష్ఠానవర్గం నిన్నటివరకు చెబుతున్నారు.

పార్లమెంట రిటోర్డు అభిప్రాయాలను కాంగ్రెసు అధ్యక్షుడు డాక్టర్ ఎస్. డి. శర్మ రెండుపోరమ్స్‌నాయకులకు ఈవారమే తెలియజేశారు.

కాంగ్రెసు పార్టీలోని రెండు పోరమ్స్‌కు లేదా అటువంటి ఇతర పోరమ్స్ ఏవి చేయడానికి అనుమతించరాదని అవసరమైతే కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డు, వర్కింగ్ కమిటీలు లాంఛనంగా నిర్ణయం గైకొన వచ్చునని ఆ వర్గాలవారు చెప్పారు.

పి. యు. సి; మెట్రిక్‌లకు గడువు పొడిగింపు

కర్నూలు, ఏప్రిల్ 5— 1973 మే. కర్నూలు నెలలో జరిగే మెట్రిక్యులేషన్, పి. యు. సి పరీక్షలకు ఫీజు చెల్లించడానికి పరీక్ష దరఖాస్తులు ఎండుడానికి కడపటి తేదీని ఏప్రిల్ 17 వరకు పొడిగించినట్టు ఆంధ్ర యూనివర్సిటీ ప్రకటించింది.

1973 ఏప్రిల్ 6 శుక్రవారం
శ్రీ ప్రమాదీచ నామ సంవత్సర చైత్ర శుద్ధ తదియ
తిథియు: మ॥ 12–05 భరణి: ఉ॥ 8–22
వర్జ్యం: రా॥ 7–36 నుంచి 9–06 వరకు

• • • •

1973 ఏప్రిల్ 7 శనివారం
శ్రీ ప్రమాదీచ నామ సంవత్సర చైత్ర శుద్ధ చవితి
చవితి: ఉ॥ 9–00 కృత్తిక: ఉ॥ 6–34
వర్జ్యం: రా॥ 9–02 నుంచి 10–59 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసో మా జ్యోతిర్గమయ"

ఇండియా చొరవ

రెండు పక్షాలమధ్య వివాదంలో ప్రతిష్టంభన ఏర్పడినప్పుడు, ఆ రెండింటిలో ఏదో ఒక పక్షం ప్రతిష్టంభన తొలగింపుకు చొరవ చేసి ముందుకు రావాలి. తన ప్రతిష్ఠకు, తన ప్రయోజనాలకు భంగం కలగని ఏధంగానే ఇట్టి చొరవ చేయవచ్చు. ఇందుకు ఏదో ఒక పక్షం సన్నద్ధపడనంతవరకు ప్రతిష్టంభన తొలగిపోదు.

సిమ్లా ఒప్పందం అమలు విషయమై ఏర్పడిన ప్రతిష్టంభన సందర్భంలో, ఉప ఖండానికి సంబంధించిన మరికొన్ని సమస్యల సందర్భంలో ఇండియా ఇప్పుడు ఇట్టి చొరవను చేస్తున్నది. ప్రధానమైన సమస్యలు రెండున్నాయి. ఒకటి బంగ్లాదేశ్‌ను పాకిస్తాన్ గుర్తించడం; రెండవది పాకిస్తాన్ యుద్ధ ఖయిదీల విడుదల.

ఈ రెండు సమస్యలు ఒకదానిపై మరొకటి ఆధారపడినట్టివి. బంగ్లాదేశ్ గుర్తింపుకు ముందు యుద్ధ ఖయిదీల విడుదల జరగాలని పాకిస్తాన్ వాదిస్తున్నది. అయితే, బంగ్లాదేశ్‌ను గుర్తించనంతవరకు పాకిస్తాన్ యుద్ధ ఖయిదీల విడుదల ప్రసక్తి లేదని ఇండియా, బంగ్లా ప్రభుత్వాలు చెబుతున్నవి. ఈ పరస్పరవిరుద్ధ వైఖరులే ఉపఖండంలో ప్రతిష్టంభనకు ముఖ్య కారణం.

ఈ ప్రతిష్టంభన తొలగింపుకే ఇండియా ఇప్పుడు చొరవ తీసుకొంటున్నది. ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి ప్రత్యేక దూత శ్రీ పి. ఎన్. హక్సార్ ప్రస్తుతం ఢాకాలో ప్రధాని ముజిబ్, విదేశాంగ మంత్రి శ్రీ కమాల్ హుస్సేన్‌లతో, తదితర ప్రభుత్వ ప్రముఖులతో సంభాషణలు జరుపుతున్నారు. ప్రతిష్టంభన తొలగింపుకు గైకొనవలసిన ఒక చర్య విషయంలో వారు ఏకాభిప్రాయానికి రాగలిగినట్టు కూడా తెలియవస్తున్నది.

ఇండియాలో సుమారు 90 వేలమంది పాకిస్తాన్ యుద్ధ ఖయిదీలున్నారు. వీరిలో తమంతటతాముగా యుద్ధ నేరాలను చేసినట్టుగా ధ్రువపడిన కొందరిని విచారణ చేయడానికి ఢాకా ప్రభుత్వం నిశ్చయించింది. ఆ విధంగా యుద్ధ నేరస్థులుగా ధ్రువపడిన 150 మంది పేర్లు జాబితాను అది సిద్ధంచేసి వుంచిందట. వారిని మాత్రం ఢాకా తీసుకువెళ్ళి విచారణ జరపడానికి, మిగిలిన ఖయిదీలను విడుదల చేయడానికి స్థూలంగా ఒక అభిప్రాయానికి ఇండియా, బంగ్లాదేశ్ ప్రభుత్వాలు వచ్చినట్టు వార్తలు తెలుపుతున్నాయి.

ఇదే నిజమైతే ఉపఖండంలో సుస్థిర శాంతిని స్థాపించడానికి జరగవలసిన కృషిలో భాగస్వామిని కావడానికి పాకిస్తాన్‌కు మరొక అవకాశాన్ని ఇండియా, బంగ్లాదేశ్‌లు ఇస్తున్నట్టు కాగలదు. అయితే, ఈ సదవకాశాన్ని పాకిస్తాన్ సద్వినియోగం చేసుకోనున్నదా? సిమ్లా ఒప్పందం అమలుకు ఒక అవరోధాన్ని తొలగిస్తే మరొకదాన్ని పాకిస్తాన్ కల్పిస్తున్నది. అందువల్ల ఇట్టి అనుమానం కలుగుతున్నది.

బంగ్లాదేశ్‌లో దొంగిపోయిన తన సైనికులందరిని బేషరతుగా విడిచిపెట్టాలని, వారిలో టోషులైనవారిపై తామే విచారణ జరపగలమని, వారిలో ఎవ్వరిని విచారణచేసే హక్కు బంగ్లాదేశ్‌కు లేదని పాకిస్తాన్ ప్రెసిడెంట్ భుట్టో వాదిస్తున్నారు. అందువల్ల 150 మంది యుద్ధ నేరస్థులను విచారణకు మినహాయించి మిగిలినవారి నందరిని విడిచిపెట్టినప్పటికి ప్రెసిడెంట్ భుట్టో సంతృప్తి చెందగలరా, బంగ్లాదేశ్ గుర్తింపుకు సిద్ధపడగలరా అని సందేహించవలసి వస్తున్నది.

బంగ్లాదేశ్ గుర్తింపుకు ప్రెసిడెంట్ భుట్టో పెడుతున్న మరొక ముఖ్యమైన షరతు– ముందుగా తాను ప్రధాని ముజిబ్‌తో లాంఛనప్రాయంగా సంభాషణలు జరపవలసి వున్నదని, ఈ సంభాషణలో తమకు బంగ్లాదేశ్‌తో గల ఆర్థికమైన, తదితరమైన లావాదేవీలు పరిష్కారం కావలసి వున్నదట. అయితే, తమ దేశాన్ని గుర్తించడానికి ముందు పాకిస్తాన్ ప్రెసిడెంట్‌తో లాంఛనప్రాయమైన చర్చలకు కూడా తాము సుముఖంగా లేమని ప్రధాని ముజిబ్ మొదటినుంచి చెబుతున్నారు.

అందువల్ల ఢాకాలో ప్రధాని శ్రీమతి గాంధి ప్రత్యేక దూత జరిపిన చర్చల ఫలితంగా పాకిస్తానీ యుద్ధ నేరస్థులు మినహా మిగిలిన ఖయిదీల విడుదలకు నిర్ణయం జరిగినప్పటికి ప్రస్తుత ప్రతిష్టంభన తొలగిపోగలదా అని సందేహించవలసి వస్తున్నది.

ఏమైనా, ప్రతిష్టంభనకు కారణం యుద్ధ ఖయిదీల విషయంలో ఇండియా మొండి వైఖరేనని పాకిస్తాన్ సాగిస్తున్నదుష్ప్రచారాన్ని కట్టిపెట్టించడానికైనా వారిలో అధిక సంఖ్యాకులను విడుదలచేయడం అవసరం. విచారణ జరుపబోని వేలాది ఖయిదీలను నిరవధికంగా అట్టిపెట్టుకొనడంలో ఔచిత్యం లేదు. వారిని విడుదలచేసినప్పటికి పాకిస్తాన్ వైఖరిలో మార్పు రాకపోతే, ప్రతిష్టంభనకు దానిదే బాధ్యతగా మరొకసారి స్పష్టం కాగలదు.

రాష్ట్రపతితో ఇండొనీసియా మంత్రి సమావేశం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 5— ఇండొనీసియన్ విదేశాంగ మంత్రి శ్రీ అదమ్ మాలిక్ మొన్న ఇక్కడి రాష్ట్రపతి శ్రీ వి.వి. గిరిని కలుసుకొని దాదాపు 15 నిమిషాలపేపు చర్చలు జరిపారు. అయిన ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధితో కూడా సమావేశమై సుమారు 20 నిమిషాలపేపు సంభాషించారు.

నేరస్థులుకాని పాకిస్తాన్ యుద్ధ ఖైదీల విడుదల

ఇండియా, బంగ్లాల మధ్య అంగీకారం

ఢాకా, ఏప్రిల్ 5— ఉపఖండంలో సాధారణ పరిస్థితి నెలకొల్పే విషయంలో గైకొనవలసిన చర్యల గురించి ఇండియా, బంగ్లాదేశ్ లమధ్య ఏకాభిప్రాయం కుదిరినట్టు తెలుస్తున్నది.

ఢాకా ప్రధాని ప్రత్యేకదూత శ్రీ పి. ఎన్. హక్సర్ విన్న ఇక్కడి బంగ్లాదేశ్ విదేశాంగ మంత్రి డాక్టర్ కామల్ హుస్సేన్‌తో తుది సంభాషణలు ముగించారు. ఓన్న ఈ సంభాషణలు 90 నిమిషాలపాటు జరిగాయి. ఈ చర్చలపై ప్రస్తావించడానికి శ్రీ పి. ఎన్. హక్సర్, డాక్టర్ కామల్ హుస్సేన్‌లు ఇరువురు విలేకరులకు తెలిపారు. 1971 యుద్ధానంతరం పరిణామాల గురించి వారిరువురూ చర్చించినట్టు తెలుస్తున్నది.

ఢాకాలో యుద్ధనేరాలపై విచారణలో సంబంధంలేని పాకిస్తాన్ యుద్ధఖైదీల విడుదలకు సంబంధించి కొత్త ప్రతిపాదనచేసే విషయమై వీరు చర్చలు జరిపారు.

బంగ్లాదేశ్‌ను గుర్తించేవరకు ఉపఖండంలో సాధారణ పరిస్థితి నెలకొనడం సాధ్యపడదని బంగ్లాదేశ్ నాయకులు అభిప్రాయపడినప్పటికి ఉపఖండంలో సుస్థిర శాంతి సాధించాలన్న ఉద్దేశంతో యుద్ధానంతర సమస్యలపై వైఖరి అవలంభించడానికి బంగ్లాదేశ్ సుముఖంగా వున్నట్టు తెలుస్తున్నది.

అయితే ఇండియా, బంగ్లాదేశ్‌లు గైకొనే కొత్తప్రయత్నం ఫలితం ఎలా వుండగలదన్నది పాకిస్తాన్ వైఖరిపై ఆధారపడి వుండగలదని పరిశీలకులు భావిస్తున్నారు.

పాకిస్తాన్ యుద్ధ ఖైదీల విడుదల సమస్య మొత్తం సమస్య పరిష్కారంలో భాగంగా వుండాలని బంగ్లాదేశ్ నాయకులు భావిస్తున్నట్టు తెలుస్తున్నది. అంటే పాకిస్తాన్‌లో చిక్కుకుపోయిన 30 వేలమంది సైనికులతో పాటు నాలుగు లక్షల మంది బెంగాలీలను స్వదేశం తరలించడం వంటి సమస్యల పరిష్కారం కూడా జరిగాలని ఆ నాయకులు భావిస్తున్నారు.

యుద్ధ నేరాలతో సంబంధంగల పాకిస్తాన్ యుద్ధఖైదీల జాబితాను బంగ్లాదేశ్ ప్రభుత్వం సిద్ధం చేసినట్టు తెలుస్తున్నది.

యుద్ధ నేరస్థుల పరిశీలన సందర్భంలో ఆ ఖైదీలను ఢాకా తీసుకొనివస్తాడు. యుద్ధ ఖైదీల సంఖ్య 150 వరకు వుండవచ్చునని అనుకుంటున్నారు. వీరిలో పాకిస్తాన్ మాజీ సైనికాధికారి జనరల్ టిక్కా ఖాన్, మేజర్ జనరల్ రావు ఫర్మాన్ అలీ కూడా వున్నారు.

90 నిమిషాల సమావేశానంతరం డాక్టర్ హుస్సేన్, శ్రీ హక్సర్‌లు ప్రభుత్వ అతిథి భవనానికి వెళ్ళారు.

చర్చలలో బంగ్లా ఆర్థికమంత్రి తాజుద్దీన్ అహమ్మద్, విదేశాంగ శాఖ కార్యదర్శి కరీమ్, ప్రిన్సిపల్ కార్యదర్శి రాహుల్ ఖుద్దూస్, ఇండియన్ హైకమిషనర్ శ్రీ సుబిమల్‌దత్, డిప్యూటీ హైకమిషనర్ శ్రీ టి.ఎన్. దీక్షిత్ కూడా వున్నారు.

హక్సర్ ఢిల్లీ ప్రయాణం వాయిదా

శ్రీ పి.ఎన్. హక్సర్ అసలు కార్యక్రమంప్రకారం నేడే ఢిల్లీ తిరిగి వెళ్ళవలసి వుంది కాని ప్రధాని షేక్ ముజిబుర్ రహమాన్‌తో ఇంకా చర్చలు జరుపవలసి వున్నందువల్ల ఆయన తన ప్రయాణాన్ని రేపటికి వాయిదా వేసుకున్నారు.

మలేసియాకు బంగ్లాదేశ్ కృతజ్ఞతలు

కౌలాలంపూర్, ఏప్రిల్ 5— మలేసియా, బంగ్లాదేశ్‌ల మధ్య దౌత్యసంబంధాలు నెలకొనడంతో రెండు దేశాల మధ్య అవిభాజ్యమైన సంబంధాలు ఏర్పడినవని మలేసియా రాజు ఉద్ఘాటించారు.

బంగ్లాదేశ్ తొలి హైకమిషనర్ జమిరుద్దీన్ తన నియామక పత్రాలను అందజేసిన సందర్భంలో ప్రసంగిస్తూ ఆయన పైవిధంగా అన్నారు.

దాదాపు జమిరుద్దీన్ సమాధానమిస్తూ, బంగ్లాదేశ్‌ను గుర్తించిన మొట్టమొదటి దేశం మలేసియా అని, అందుకు తాము కృతజ్ఞత తెలియజేసుకుంటున్నామని అన్నారు. అంతర్జాతీయ సంస్థలలో దౌత్య రీత్యా తమను బలపరుస్తున్నందుకు కూడా మలేసియాకు బంగ్లా రాయబారి కృతజ్ఞత చెప్పారు.

పాకిస్తాన్‌కు బీహారీ ముస్లింల తరలింపు

రొలిజట్టు 12వ తేదీన పయనం

అట్టాంటా, ఏప్రిల్ 5— బంగ్లాదేశ్ ఏర్పడిన పోరాటం సందర్భంలో నేపాల్ వారిపోయిన బీహారీ ముస్లింల తొలిజట్టును విమానాలద్వారా లాహోర్ తీసుకొని వెళ్ళడానికి పాకిస్తాన్ ఏర్పాట్లు చేసింది.

ఇండియా మీదుగా రెండు నేపాల్ విమానాలలో బీహార్ ముస్లింలు ఏప్రిల్ 12, 14 తేదీలలో బీహార్ వెడతారు. ఇందుకు పాకిస్తాన్ దౌత్య కార్యాలయం ఇప్పటికే రెండు విమానాలను అద్దెకు తీసుకున్నది.

గరివిడి ఫ్యాక్టరీకి విద్యుచ్ఛక్తి కొరత

6 వేల మంది కార్మికులకు రిట్రెంచిమెంటు ప్రమాదం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

విజయనగరం, ఏప్రిల్ 5— ఏప్రిల్ 11వ తేదీనాటికి బొగ్గు విద్యుచ్ఛక్తి విడుదలచేయకపోతే దాన్ని ఆశాభావంతో, గరివిడిలో వున్న పెద్దలో హుంగేసు, పెద్దలోక్రోము యూనిట్లలో సిబ్బంది రిట్రెంచిమెంటును ఆ తేదీ వరకు నిలిపివేశారు. ఈ రిట్రెంచిమెంటు నేటినుంచి అమలుకావలసి వున్నది.

గవర్నర్‌కు తాము చేసిన విజ్ఞప్తులు పలప్రదం కాలేదని, వైజాగ్‌లో గవర్నర్ సలహాదారుతో మేనేజ్‌మెంటు జరిపిన సంధానములు ఎట్టి ఫలితం కొనిరాలేదని వర్కర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీ పి. రామకృష్ణ చెప్పారు.

కంబోడియాపై అమెరికా విమానదాడి

వైగాన్, ఏప్రిల్ 5— బి 52, ఎఫ్.111 బాంబర్లతోపాటు అమెరికా యుద్ధ విమానాలు కంబోడియాలో వివిధ కేంద్రాలపై పెద్ద ఎత్తున దాడులు జరిపినట్టు లాంతియం పరిష్కారానికి కమ్యూనిస్టులను వత్తిడి చేయడానికి ఈ దాడులు ఉద్దేశించబడినట్టు విశ్వసనీయవర్గాల ద్వారా తెలుస్తున్నది.

డిసెంబర్‌లో హనోయి, హైఫాంగ్‌లపై జరిగిన దాడులవలె ఈ దాడులు మిక్కిలి తీవ్రమైనవని ఈ వర్గాలవారు చెప్పారు.

మార్చి 14వ తేదీన ఒక ఏకోదాలో జరిగిన ప్రేలుడు విప్లవ ప్రభుత్వం జరిపిన "కెర్రిసు దర్శ"అని అంతర్జాతీయ వర్గ వేక్షక సంఘం వర్గాలవారు చెప్పారు.

ఈ సంఘటనలో 22 మంది మరణించగా ఎనిమిది మంది గాయాలు తగిలినవి

దినవాక్యం

బ్రాడ్‌గేజ్ వ్యాగన్ వర్క్‌షాపు చిత్రగుంటలో స్థాపించాలి

దక్షిణ మధ్యరైల్వేలో సుమారు పందొమ్మిదికోట్ల రూపాయల ఖర్చుతో వ్యాగన్ వర్క్‌షాప్ నిర్మాణానికి రైల్వేబోర్డు మంజూరుచేసింది. ఈ నిర్ణయం హర్షించదగ్గది.

దక్షిణ మధ్యరైల్వేలో ఇంతవరకు ఇంత పెద్దదైన వర్క్‌షాపులేదు. ముఖ్యంగా గూడ్సు వ్యాగన్లు రైళ్ళ రద్దీగల ఈ మార్గంలో బ్రాడ్‌గేజ్ వ్యాగన్ వర్క్‌షాప్ ఆవశ్యకత ఎంతైనా వున్నది.

నెల్లూరు సమీపానవున్న ఈ వర్క్‌షాపును చిత్రగుంటలో నెలకొల్పడంవల్ల కలిగే ప్రయోజనాలు కలగుతాయి. ముఖ్యంగా ఈ వర్క్‌షాపుకు కావలసిన విద్యుత్, నీటి సరఫరా స్థలం, ఇంధనవసతి మొదలైన వసతులు కలిగివున్నవి. ఈ వర్క్‌షాప్ మద్రాస్–ఢిల్లీ, మద్రాసు–హౌరా, మద్రాసు–హైదరాబాద్–బొంబాయి మార్గంలో కేంద్రంగా వున్నది.

రైల్వేలోకు వెంటనే నిర్మాణ కార్యక్రమం చేపట్టి దక్షిణ మధ్య రైల్వేలో వందలమంది కార్మికులకు ఉపాధి కలిగించి, పెక్కు అనుబంధ పరిశ్రమల స్థాపనకు తోడ్పడాలి.

డి. బాపయ్య,
సివిల్ ఇంజనీరు, గుంటూరు 4.

ప్రశంసనీయమైనపంచాయతీ

ప్రస్తుత వికేంద్రీకరణ పంచాయతీరాజ్ సంస్థ పరిపాలనా పద్ధతులలో భారత స్వాతంత్ర్య రజతోత్సవాల సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌లోని గుర్రవరేపు పంచాయతీ దేశంలో మి ఉత్తమ పంచాయతీగా ఎన్నిక కావడం ఆంధ్రులకు గర్వకారణం.

గ్రామపంచాయతీల పరిపాలనలో అటువంటి ఉత్తమ శ్రేణి సంపాదించిన సర్పంచ్ శ్రీ ఆళ్ళపల్లి రాజమన్నారు. నిజంగా అభినందనీయులు.

ఇదే స్ఫూర్తితో అన్ని పంచాయతీల నిర్వాహకులు ఆదర్శంగా తీసుకోవలసిన కొనుతున్నాను.

సంజాల వెంకటేశ్వరరావు,
పంచాయతీ సర్పంచ్, పామర్రు, కృష్ణా జిల్లా.

"అర్చకులుగా హరిజనులు"

ఇటీవల తమిళనాడు ప్రభుత్వం హరిజనులను దేవాలయ అర్చకులుగా నియమించవలసిన నిర్ణయించడం ముదావహం.

అస్పృశ్యత నిత్యలవిడిగా కనిపిస్తున్న ఈ రోజులలో ఇటువంటి నిర్ణయం అంటరానితనాన్ని అంతం చేయవచ్చు. తమిళనాడు ప్రభుత్వానికి కృతజ్ఞతలు.

త్వరలోనే అన్ని రాష్ట్రప్రభుత్వాలు ఇట్టి నిర్ణయాన్ని తీసుకొని నవసమాజ స్థాపనకు పూనుకు వెయువలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాం.

పి. జయనాథరావు,
అధ్యక్షుడు, ప్రగతి సేవాసికేతన్ కార్యావరణ సంఘం,
కంచికచర్ల, కృష్ణాజిల్లా

పిడుగుపాటువల్ల 30 మంది దుర్మరణం

కేరళలో దుర్ఘటన: ఆస్పరికి ప్రమాదస్థితి

కోజికోడ్, ఏప్రిల్ 5— మొన్న రాత్రి ప్రారంభమైన తర్వాత పాల్ఘాట్ నుంచి సుమారు 50 కిలోమీటర్ల దూరంలోవున్న మంగళం ఆనకట్ట సమీపాన కుంజార్‌పేట అటవీ ప్రాంతంలో పిడుగు పడగా కనీసం 30 మంది దుర్మరణం చెందినట్టు ఇక్కడికి అందిన వార్తలు తెలుపుతున్నాయి.

తీవ్రమైన గాయాలతో పెక్కుమంది ఇతరులను ఆశ్రయాలు గవర్నమెంట్ ఆసుపత్రిలో చేర్చారు. వారిలో కనీసం అర్గురు ప్రమాద స్థితిలో వున్నారు.

మృతులలో పెక్కుమంది దేహాలు దాదాపు గుర్తుపట్టడానికి వీలులేనంతగా కాలిపోయాయి.

మృతుల సంఖ్య కనీసం 35 వరకు వుండవచ్చునని అనధికార వార్తలు తెలుపుతున్నాయి.

ఇప్పటికి 22 మంది మృతులు కనిపించాయని, కలిలాలో మరికొన్ని కూడా వుండవచ్చునని భావిస్తున్నారని ఇక్కడికి చేరిన వార్తలు పేర్కొంటున్నాయి.

ఈ నిర్భాగ్యులు గారవిద్రలో వున్న సమయంలో పిడుగుపాటుకు గురైనట్టు తెలుస్తున్నది. పాల్ఘాట్ జిల్లాలో కడిచిన రెండు రోజులుగా ఉరుములు మెరుపులతో కుంభవృష్టి కురుస్తున్నది. జిల్లా కలెక్టర్, ఇంకా ఉన్నతాధికారులు ఈ దుర్ఘటన జరిగిన ప్రాంతానికి వెళ్ళారు.

ఈ హోర వివర్తులలోనే మృతిచెందిన వారిలో ఒక్కరు మినహాగా తక్కిన వారంతా 20 మొదలుకొని 25 సంవత్సరాల లోపు వయస్సుగల స్త్రీలేనని పాల్ఘాట్ నుంచి విన్నర్తాత్రి ప్రాప్తమైన తర్వాత వార్తలు చేరాయి.

వారందరు వ్యవసాయ కూలీలు అని త్రిచూరు జిల్లాకు చెందినవారని, వారిని ఒక కంట్రాక్టర్ అటవీప్రాంతంలో వ్యవసాయపు పనుల నిమిత్తం తీసుకొనిరావడం జరిగిందని ఈ వార్తలు తెలుపుతున్నాయి.

ఈ కూలీలు తలదాచుకుంటున్న ఇళ్ళు కూడా పూర్తిగా నాశనమైనాయి. ఈ కూలీల హోటళ్ళట్టీ కూడా తగులబడిపోయింది.

మృతుల దేహాలను గుర్తుపట్టిన తర్వాత వారి కుటుంబాలకు సహాయంగా కొంత మొత్తాన్ని ప్రభుత్వం మంజూరుచేయగలదని పాల్ఘాట్ కలెక్టర్ చెప్పారు.

ఢిల్లీలో వెంకన్నచౌదరి నిరాహారదీక్ష పరమణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 5— ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రంకోసం గత 35 రోజులుగా నిరాహార దీక్ష జరుపుతున్న ఆంధ్రప్రాంతం సంఘ సేవకుడు శ్రీ యార్లగడ్డ వెంకన్నచౌదరి తన దీక్షను నిన్న విరమించారు.

నిరాహారదీక్షను విరమించినప్పుడు ఆచార్య కృపలానీ అక్కడ వున్నారు. శ్రీ వెంకన్నచౌదరికి శ్రీ కృపలానీ ఎళ్ళరసం అందించారు. అప్పుడు అక్కడ శ్రీ కె. సూర్యనారాయణ, మరి కొంతమంది ఎం.పిలు కూడా వున్నారు. తాను 42వ్రోజు బదులు కోల్పోయినట్టు శ్రీ చౌదరి చెప్పారు.

ఆచార్య రంగా సలహాను పురస్కరించుకొని తాను నిరాహారదీక్ష విరమించినట్టు అయన చెప్పారు. ప్రత్యేక రాష్ట్ర సాధనకు ప్రజలను సమీకరించే నిమిత్తం తాను ఏప్రిల్ ఎదవ తేదీన హైదరాబాద్ వెళ్ళగలనని అయిన వివరించారు.

ప్రత్యేక రాష్ట్రంకోసం కొత్తగా పోరాటం ప్రారంభించడానికి దాదాపు 30 వేలమందితో కలసి న్యూఢిల్లీ రాజధానికి కూడా శ్రీ వెంకన్నచౌదరి తెలియచేశారు.

త్వరలో ఢిల్లీ అధికార బృందం జపాన్ సందర్శన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 5— ఇండియా జపాన్ సహకారంతో నిర్మించిన సంకల్పించిన అయిదు ఎరువుల ఫ్యాక్టరీలకు జపాన్ ద్రవ్యరుణం సంపాదించే విషయమై చర్చించడానికి ఒక అధికార ప్రతినిధివర్గం త్వరలో జపాన్ సందర్శించనున్నది.

అయిదు ఎరువుల ఫ్యాక్టరీల నిర్మాణానికి "ఇండియన్ ఇండియా లిమిటెడ్"అన్న సంస్థ జపాన్‌కు చెందిన టోయో ఇంజనీరింగ్ కార్పొరేషన్ సహకారంతో ప్రతిపాదన సమర్పించింది. వీటిలో మూడు ఫ్యాక్టరీలు దేశ మధ్యభాగంలోను, రెండు ఫ్యాక్టరీలు కోస్తాప్రాంతంలోను నెలకొల్పబడతాయి.

దేశం మధ్యభాగంలో నిర్మించే ఫ్యాక్టరీలు కోటాకు 900 టన్నుల అమ్మోనియా ఇస్తుతిచేస్తే, కోస్తాప్రాంతంలోని ఫ్యాక్టరీలు 13 వందల టన్నుల అమ్మోనియా ఉత్పత్తిచేస్తాయి.

కొత్త ఎరువుల ఫ్యాక్టరీల నిర్మాణానికి సంబంధించి ఇటలీ నుంచి, బ్రిటన్ నుంచి ఇలా ప్రతిపాదనలు కూడా వచ్చినవి.

ఈ ప్రతిపాదనలు దర్యాప్తు ప్రారంభిక దశలో వున్నవి.

సూర్యాపేట దుర్ఘటనపై ఏక సభ్య సంఘం నివేదిక

సమర్పించేందుకు రెండునెలల వ్యవధి ఇచ్చినట్టు లోకసభలో వెల్లడి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 5— 5 ఫిబ్రవరి 21వ తేదీన సూర్యాపేటలో జరిగిన కరెంటు పారాయిద్యుత్తునపై విచారణకు ఆంధ్రప్రదేశ్ రెవిన్యూబోర్డు ప్రథమ సభ్యుడు శ్రీ ఎ. కృష్ణస్వామి నాయకత్వంలోని ఏక సభ్య సంఘం తన నివేదికను సమర్పించడానికి రెండు మాసాలు వ్యవధి ఇచ్చినట్టు ఈన్న లోకసభలో తెలియజేశారు.

గుజరాత్ కొత్త గవర్నర్

అహమ్మదాబాద్, ఏప్రిల్ 5— గుజరాత్ గవర్నరుగా శ్రీ కె. కె. విశ్వనాథన్ నిన్న ఉదయం ఇక్కడి రాజభవన్‌లో ప్రమాణస్వీకారం చేశారు. హైకోర్టు జాతీయ ప్రధాన న్యాయమూర్తి శ్రీ పి. జగదేవన్ అయనచేత పదవీస్వీకార ప్రమాణం చేయించారు.

ఇప్పటి వరకు శ్రీ శ్రీమన్నారాయణ్ గుజరాత్ గవర్నరుగా వున్నారు. ఈ రాష్ట్రానికి గవర్నరుగా వున్నవారిలో శ్రీ విశ్వనాథన్ వాల్గవవారు.

ప్రెసిడెంట్ భుట్టో ఇరాన్ ప్రయాణం వాయిదా

పాకిస్తాన్‌లో సైనికోద్యోగుల అరెస్టు తర్వాత పరిణామాలను జాగ్రత్తగా పరిశీలించే నిమిత్తం

జాతీయ అసెంబ్లీ బహిష్కరణను కొనసాగించిన రాజ్యాంగాన్ని ఆమోదించగలమని ప్రతిపక్షాలకు హెచ్చరిక

న్యూఢిల్లీ, ఏప్రిల్ 5— పాకిస్తాన్ ప్రెసిడెంటు భుట్టో తన ఇరాన్ పర్యటనను వాయిదావేసుకున్నారు. తనను పదవిచ్యుతుడిచేయడానికి జరిగిన కుట్రలో పాల్గొన్నవారి కొందరిని ఎంపికోలన్ని ధృవీకరించిన అయిన తన ఇరాన్ పర్యటనను రద్దుచేసుకొన్నారు.

ముందుగా నిర్ణయించుకొన్న కార్యక్రమం ప్రకారం భుట్టో ఎనిమిదిన ఇరాన్ బయలుదేరవలసివుంది. కాని ఆయన ఇప్పుడు పదవ తేదీన బయలుదేరనున్నట్టు పాకిస్తాన్ రేడియో ఈన్న తెలియచేసింది.

ప్రభుత్వంపై కుట్ర జరిపారన్న ఆరోపణపై పదుపుర సైనికోద్యోగులను అరెస్టు చేసిన దృష్ట్యా దేశంలో పరిస్థితి స్వయంగా పరిశీలించేనిమిత్తం అయిన తన ప్రయాణానికి వాయిదా వేసుకొని వుండవచ్చునని చెహరాసీలోని బి. బి. సి విలేకరి తెలియజేశారు.

జాతీయ అసెంబ్లీలో రాజ్యాంగంపై జరుగుతున్న చర్చను ప్రతిపక్షాలు బహిష్కరించడంతోనూ అయిన ప్రయాణంవాయిదా చేయడానికి కారణం కావచ్చునని అనుకుంటున్నారు.

అయితే రావల్పిండిలో పాకిస్తాన్ విదేశాంగశాఖ ప్రతినిధి మాట్లాడుతూ భుట్టో ప్రయాణం వాయిదాకు ఎట్టికారణం తెలియజేయలేదు.

పాకిస్తాన్ పైలటుల సంఘం మాజీ ప్రధాన కార్యదర్శి ఎయిర్‌మార్షల్ అస్గర్ ఖాన్ ఇందులను పోలీసులు అరెస్టుచేసినట్టు రావల్పిండిలోని రాయిటర్ విలేకరి తెలియజేశారు.

అస్గర్ ఖాన్ ఎక్కడ వున్నారో తెలియలేదు.

ప్రతిపక్షాలకు భుట్టో హెచ్చరిక

రావల్పిండి, ఏప్రిల్ 5— ఆతీయ అసెంబ్లీ బహిష్కరణను విరమించకపోతే మెజారిటీ పార్టీ (పీపుల్స్ పార్టీ) వారు లెక్కచేయకుండా రాజ్యాంగాన్ని ఆమోదించగలదని ప్రెసిడెంట్ భుట్టో నిన్న ప్రతిపక్షాలను హెచ్చరించారు.

యునైటెడ్ డెమొక్రాటిక్ ఫ్రంట్ ప్రతినిధులతో రెండు సార్లు చర్చలు జరిపిన తర్వాత ఆయన ఈ హెచ్చరిక చేశారు. ఆ సమావేశాలలో ప్రతిపక్షాల పెక్కు కోర్కెలను భుట్టో తిరస్కరించారు.

అంతేగాకుండా జనవరి ఎన్నికలు జరపాలన్న ప్రతిపాదనను, ఎన్నికలపై అంశాలను ఎత్తివేయాలన్న సూచనను కూడా భుట్టో తిరస్కరించారు.

ప్రెసిడెంట్ భుట్టో, మరి ఆరుగురు ప్రతిపక్ష నాయకులు తన గృహంలో జరిపిన చర్చల ఫలితాలు గురించి అధికారికంగా ఎట్టి ప్రకటన జరగలేదు.

అయితే భుట్టో చేసిన ప్రకటనలో మాత్రం జాతీయ అసెంబ్లీ బహిష్కరణకు వ్యతిరేకత చెప్పారని ప్రతిపక్ష నాయకులు పేర్కొన్నారు.

ప్రతిపక్ష నాయకులు 11 కోర్కెలు జాబితాను అందజేయగా అందులో ఒక కోర్కెను ప్రెసిడెంట్ భుట్టో ఆమోదించారు. అది కూడా ఏప్రిల్ ఎనిమిదవ తేదీన జాతీయ అసెంబ్లీ తిరిగి సమావేశమవుతున్నట్టు ప్రతిపక్షాలు హామీనివ్వగా కూడా భుట్టో పైచిత్రమే ఆ సూచనను ఆమోదించారు.

రాశిఫలం

6–4–1973 శుక్రవారం

శ్రీ ప్రమాదీచ చైత్ర శుద్ధ తదియ శుక్రవారం. కృత్తికా నక్షత్రం. ఆయుర్, యంత్ర కర్మలకు పనికి వచ్చే మంచిరోజు

మేషం: కార్యసాధన చేసుకొనగలుగుతారు. వైద్యాభ్యాసముంటుంది. వైద్యకార్యాలు నిర్వహిస్తారు. ఉంటే, డబ్బుకు ఇబ్బందిగా వుంటుంది. వృత్తి సాగుతుంది. కాని, ఏమంటం. తగాదాలు వస్తవి.

వృషభం: నగలు, బట్టలు మొదలయినవి కొంటారు. చదువు సంతలలో బాగా జాగ్రత్తగా ఉండాలి. దూరప్రయాణ విరమణ మంచిగా తలపెట్టవచ్చు. భోజనం వంటి సౌకర్యాలు యింపుగా వుంటవి.

మిథునం: డబ్బు సమస్యలు మెరుగుగా దారికి పెట్టగలవు. కుటుంబంలో ఈ సమస్య ప్రధానంగా వుంటుంది. బుద్ధి బలంతో సంఘంలో గౌరవం పొందుతారు. విద్యారంగంలో జాగ్రత్తగా వుండాలి.

కర్కాటకం: ఉద్యోగంలో, వ్యాపారాలలో తెలివితేటలు బాగా చూపించి మంచిలాభం పొందుతారు. బోజనాదులలో దోషంవల్ల అనారోగ్యం చేస్తుంది. చిన్న లేదాదేనలో మోసపోతారు.

సింహం: ఇల్లు విడిచి అయిన కాలుపెడితే గౌరవం, అవమానం కనబడుతవి. నెరవేరవలసిన పనులు నెరవేరవు. డబ్బు అప్పు పెట్టడంలో అప్రమత్తులు ఏర్పడడంవల్ల అశాంతగా వుంటుంది.

కన్య: మీరు మాట్లాడే మాటలలోని హాస్యాన్ని గమనించక, ఎదుటివారు మీలో బోల్తాపడతారు. వృత్తిలో శ్రమ ఎక్కువగావున్నా, ఇంకా ఇబ్బందులుండవు. కుటుంబంలో వ్యయం మధికం.

తుల: వాయిదాపడ్డ నిర్వహించవలసిన పనులు వత్తిడి ఎక్కువగా వుంటుంది. వ్యవహారాలలో మీయుక్తి చాతుర్యం బాగా పనిచేస్తుంది. పనులు కొనసాగించడానికి పెట్టు చూపిస్తారు.

వృశ్చికం: మనంచేసిన ఆలోచన మంచిదా, కాదా అనే గుంజాటన యెక్కువ. పన్నాయుడు, వాదులు మొదలయినవారు తగినవిధంగా తగ్గుతారు. వ్యాంత దాన్యంలో దైవ కార్యాలు నెర

ఉపఖండంలో శాంతికి త్రైపాక్షిక సమావేశం

ఇండియాకు చైనా ఎట్టి ప్రతిపాదన చేయలేదని శ్రీ స్వర్ణసింగ్ విస్పష్ట ప్రకటన

న్యూఢిల్లీ. ఏప్రిల్ 5—

ఇండియా, పాకిస్తాన్, బంగ్లాదేశ్‌లను మరింత సన్నిహితం చేసే ఉద్దేశంతో త్రైపాక్షిక సమావేశంజరపాలని ఇండియాకు చైనా ఎట్టి ప్రతిపాదన చేయలేదని నేడు లోకసభలో విదేశ వ్యవహారాల మంత్రి శ్రీ స్వర్ణసింగ్ స్పష్టంగా ప్రకటించారు.

వీరేశలింగంగారి జయంత్యుత్సవం

వచ్చే నెలలో జరపడానికి శ్రీ మూలరొందయ్యఅధ్యక్షతన ఆహ్వాన సంఘం ఏర్పాటు

("ఆంధ్ర జ్యోతి" విలేకరి)

రాజమండ్రి, ఏప్రిల్ 5— శ్రీ కందుకూరి వీరేశలింగం పంతులు జయంత్యుత్సవాన్ని వచ్చే నెలలో పెద్దయెత్తున జరుపడానికి మొన్న స్థానిక వీరేశలింగం ఆస్తిక కళాశాలలో హితకారిణి సమాజ కార్యదర్శి అధ్యక్షతన జరిగిన సమావేశంలో నిర్ణయించారు.

ఈ సందర్భంగా రాష్ట్రచేనేత శాలి మిల్లుల శాఖ డైరెక్టరు శ్రీ లింగం మారి కొండయ్య అధ్యక్షులు, హితకారిణి సమాజం కార్యదర్శి శ్రీ మొండేటి లక్ష్మీపతి కార్యదర్శి, శ్రీయుతులు డాక్టరు ఎ. వి. నాగేశ్వరరావు. ఇనుమర్తి వీరభద్రరావు. అవసరాల రామారావు. అక్కిరాజు కొటయ్య. కంభంపాటి రామశాస్త్రి. ఉపాధ్యక్షులుగా, మరికొందరు సభ్యులుగా ఆహ్వాన సంఘాన్ని ఏర్పాటుచేశారు.

రాజమండ్రి, పెద్దాపురం, పిఠాపురం, చీరాల, విజయనగరం, విజయవాడ మొదలయిన వివిధప్రదేశాలలో 125 వ జయంత్యుత్సవాలను జరపడానికి వీరు నిర్ణయించారు.

ఉచిత వైద్యశాల

రాజమండ్రి, ఏప్రిల్ 5— నేతాజీ యువజన సమితి పశ్చిమహిందూ పరిషత్, సహకారంతో నిర్వహించే ఉచిత వైద్యశాలకు మొన్న శ్రీ పేదూరి సత్యనారాయణ ప్రారంభోత్సవం చేశారు. శ్రీ నాళ్ళ శేషాచేశ్వరుడు సభకు అధ్యక్షత వహించారు.

శ్రీయుతులు కూచిమంచి కామేశ్వరరావు. అల్లు భాస్కరరావు. పోతురి రామమూర్తి. ఎస్. ఎస్. పరబ్రహ్మమూర్తి. అడారి సాంబమూర్తి. బి. వి. జి. భాస్కరరావు, వి. వి. వి భాస్కరరావు, ఆర్. హన్మ. వి. అప్పారావు. కె. రామలింగాశ్రమ. మరిపెటి నాగేశ్వరరావు ప్రభృతులు సభలో ప్రసంగించారు.

రిక్రియేషన్ క్లబ్

రాజమండ్రి, ఏప్రిల్ 5— "బెర్గ్రాఫ్ రిక్రియేషన్ క్లబ్" వారిక వార్షికోత్సవ సమావేశం మొన్న శ్రీ ఎస్. డి. ముత్తు అధ్యక్షతన జరిగినది. ఈకింది నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

శ్రీ టి. టి. ఎస్. ఇన్‌ఛార్జి అధ్యక్షులు. శ్రీ పై. పోతరాజు కార్యదర్శి. శ్రీ టి. జి. శాస్త్రి సహాయ కార్యదర్శి. శ్రీ ఎస్. వి. రావు కోశాధికారి. శ్రీ వి. వి. ఎస్. సత్యనారాయణ ఆడిటర్.

రోటరీ క్లబ్బు

రాజమండ్రి, ఏప్రిల్ 5— మొన్న స్థానిక రోటరీక్లబ్బు వార్షికోత్సవ సమావేశం ప్రెసిడెంటు శ్రీ టి. ఎస్. చలపతిరావు అధ్యక్షతన జరిగినది. ఈ క్రింది నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు:

శ్రీ అసెంబ్లీ ప్రేమకుమారరెడ్డి అధ్యక్షులు. శ్రీ వి. పి. జాషా ఉపాధ్యక్షులు. శ్రీ పై. మాధవరావు కార్యదర్శి. శ్రీ ఎ ఎస్. జాషా సహాయ కార్యదర్శి. శ్రీ బత్తు కనకలింగరావు కోశాధికారి.

శ్రీ యుతులు సి. సూర్యనారాయణ. ఆర్. కె. మహేశ్వరి. బోడా శ్రీరామ నరసింహం. వి. గుడుసాయి డైరెక్టర్లు.

లయన్స్ క్లబ్

రాజమండ్రి, ఏప్రిల్ 5— మొన్న స్థానిక లయన్స్ క్లబ్ వార్షికోత్సవ సమావేశం ప్రెసిడెంట్ శ్రీ వాసిరెడ్డి ప్రభాకరరావు అధ్యక్షతన జరిగినది. ఈ క్రింది నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు:

శ్రీ ఐలపత్ర సూర్యనారాయణమూర్తి అధ్యక్షులు. శ్రీ కొయ్యలమూడి అప్పారావు కార్యదర్శి. శ్రీ విహారీ చందుపాలి కోశాధికారి.

కొయ్యలగూడెం, ఏప్రిల్ 5— పశ్చిమగోదావరి జిల్లా ఏజెన్సీ జీలుగుమిల్లి అడవులలో 12 బస్తాల దియ్యం, వంద బస్తాల ధాన్యం అమ్ముడు జిల్లాకు అక్రమ రవాణా అవుతుండగా పోలవరం తహసీల్దారు శ్రీ డి. రామారావు పట్టివేశారు.

ఆంధ్రోద్యమంలో డి.ఎమ్.కె. పాత్ర

పుదుచ్చేరి అసెంబ్లీలో కమ్యూనిస్టు నాయకుని ఆరోపణ

పుదుచ్చేరి, ఏప్రిల్ 3— ఆంధ్రోద్యమంలో డి.ఎమ్.కె. పాత్ర కలదని, పార్లమెంటు సభ్యుడు శ్రీ విశ్వనాథన్ డి.ఎమ్.కె. విధాన విధానానికి అనుగుణముగా పేర్పాటు వాదులకు మద్దతు నివ్వడానికి ఆంధ్రలో ప్రయత్నం జరిగినట్లు తనవద్ద రికార్డులు వున్నాయని కమ్యూనిస్టు నాయకుడు శ్రీ వి. సుబ్బయ్య పుదుచ్చేరి అసెంబ్లీలో చెప్పారు.

ఈ ఆరోపణపట్ల డి. ఎమ్. కె సభ్యులు విస్మయ తెలిపారు. పరిశీలకుడుగా మాత్రమే శ్రీ విశ్వనాథన్ ఆంధ్రలో పర్యటించారని పేర్కొన్నారు.

ఆంధ్రోద్యమంలో డి.ఎమ్.కె.కు ఎట్టి సంబంధంలేదని పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ డి. రామచంద్రన్ విలేకరులకు తెలిపారు.

సామర్లకోటలో 144 వ సెక్షన్ కొనసాగింపు

పెద్దాపురం, ఏప్రిల్ 5— తూర్పుగోదావరి జిల్లా సామర్లకోట పట్టణంలో ఒకటి నుంచి పదవ తేదీ వరకు 144 వ సెక్షన్‌ను అమలు పరుస్తూ రాకినాడ కలెక్టరు పేజి స్పేట్ శ్రీ లాసన్ ఉత్తర్వు జారీ చేశారు.

గత నెల 12 వ తేదీన కొందరు ప్రత్యేక ఆంధ్రోద్యమకారులు మద్రాసు-హౌరా మెయిల్‌ను గంటసేపు ఆపిన సంఘటనకు పురస్కరించుకుని 10 నుంచి 31 వ తేదీవరకు విధించిన 144 వ సెక్షన్‌ను ఇంకా పొడిగించారు.

144 వ సెక్షన్ అమలులో వుండగా ఒకటవ తేదీన ఏమైక్యరాష్ట్రవాదులు సభను అనుమతించారని నామినేషన్ యూత్ ఆర్గనైజేషన్ ప్రెసిడెంటు శ్రీ కె. పద్మనాభం ఆరోపించారు.

హైదరాబాద్‌లో ఆంధ్రప్రదేశ్ ఉప సంఘేదు మంత్రి రాష్ట్రాలయాన్ని గవర్నర్ సంహోదారు శ్రీ సరీన్ సందర్శించి సమీక్ష దృశ్యం

నిరక్షరాస్యత నిర్మూలనకు యువజనుల వినియోగం

పథకం పరిశీలనలో వున్నట్టు కేంద్ర మంత్రి వెల్లడి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 5— దేశంలో నిరక్షరాస్యతను, సాంఘిక సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం అన్ని విధాలా కృషిచేయగలదని కేంద్ర విద్యాశాఖ మంత్రి శ్రీ డి. పి. యాదవ్ నేడు లోకసభలో చెప్పారు.

తన మంత్రిత్వ శాఖ మధ్యలో జరిగిన చర్చలో కల్పించుకుంటూ శ్రీ యాదవ్, ఈ విషయంలో యువజనుల శక్తియుక్తులను వినియోగించుటకు విధానం పరిశీలనలో వున్నదని చెప్పారు. ఆ విధానాన్ని అయిదు సంవత్సరాల వ్యవధిలో అమలుచేయడం జరుగుతుందని ఆయన అన్నారు.

కార్యక్రమాన్ని నూరు శాతం యువజన కేంద్రాలు నిర్వహిస్తాయి. మరిన్ని యువజన కేంద్రాలను ఇందు నిమిత్తం ప్రారంభించడం జరుగుతుంది.

దేశంలో నిధి విద్యావకాశాలు కలుగుచేయడంలోను, వాటిని అమలుచేయడంలోను కేంద్రం పెద్దఎత్తున పాలు పంచుకోవలసిన అవసరం వుందని నేను లోకసభలో కొందరు సభ్యులు చూపించారు. విద్యా మంత్రిత్వశాఖ ఎప్పుడూ చర్చ సందర్భంలో ఈ విషయాన్ని దాక్కి చెప్పడం జరిగింది.

పిల్లలు సందర్శించే సాంస్కృతిక ప్రతిభిదివస్తాలను ఏర్పాటుచేయడంలోను, అమలుచేయడంలోను కనుదగ్రత్తగా వ్యవహరించాలని కాంగ్రెసు సభ్యుడు శ్రీ రుద్ర ప్రతాప్‌సింగ్ ప్రభుత్వాన్ని కోరారు. దేశ స్వరూపాన్ని చక్కగా ప్రతిబింబించే పిల్లలను మాత్రమే పంపాలని ఆయన పేర్కొన్నారు.

విద్యా విధానంలో సమూల మార్పును దేశిని ప్రవేశపెట్టడం జరగవలసిన దని డి. ఎం. కె. సభ్యుడు శ్రీ స్వామినాథన్ వాదం వెలిబుచ్చారు. పాఠశాల ఉపాధ్యాయులను గురువులుగా పరిగణించడం జరుగుతున్నదని ఆయన విమర్శించారు.

సమైక్య విలీనమణకు ఆంధ్ర గ్రామోద్యోగుల నిర్ణయం

8 వ తేదీనుంచి విధులకు హాజరు

కావాలని కార్యాచరణ సంఘం విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 5— ఆంధ్ర రాష్ట్రీయ గ్రామోద్యోగుల సంఘం కార్యాచరణ సమితి నేడిక్కడ సమావేశమై 10 రోజులుగా చేస్తున్న సహాయ నిరాకరణోద్యమం నేటి నుంచి విరమించాలని ఏకగ్రీవంగా తీర్మానించింది.

ఈ నెల ఎనిమిదవ తేదీ నుంచి విధులకు హాజరు కావలసిందిగా సమితి గ్రామోద్యోగులకు విజ్ఞప్తి చేసింది.

సహాయ నిరాకరణోద్యమ కాలాన్ని డ్యూటీలో వున్నట్టుగా పరిగణించి, ఆకాలానికి పూర్తి వేతనాలు ఇవ్వడానికి, కరవుభత్యం పెంచడానికి గవర్నరు సలహాదారు శ్రీ వి. కె. రావు హామీ ఇచ్చిన నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నారు.

ఈ విషయాన్ని గ్రామోద్యోగుల సంఘం కార్యదర్శి శ్రీ డి. సత్యనారాయణ నేటి సాయంత్రం ప్రకటించారు.

లాయక శ్రీ సత్యనారాయణ నాయక అధ్యక్షతన శ్రీ కె. రంగారెడ్డి. పై. సుజీత రావు. అధ్యక్షి, కార్యదర్శులు రాయలసీమ గ్రామోద్యోగుల సంఘం, శ్రీ జి. ఎం. వెంకటరావు. ఎం. వి. నారాయణరావు సహాయ కార్యదర్శులు శ్రీ వి. కె. రావును కలుసుకున్నారు.

చర్చలలో రెవిన్యూ శాఖ కార్యదర్శి శ్రీ కృష్ణస్వామి కూడా పాల్గొన్నారు.

వెంటనే చర్య తీసుకున్నందుకు శ్రీ సత్యనారాయణ. శ్రీ వి. కె. రావుకు కృతజ్ఞతలు తెలిపారు.

రాయలసీమలో దుర్భిక్ష పరిస్థితులు

శ్రీ సరీన్ కు శ్రీ వెంకటసుబ్బయ్య విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 4— రాయలసీమ అభివృద్ధిలోకి చైర్మన్, శాసన మండలి సభ్యుడు శ్రీ నివర్తి వెంకటసుబ్బయ్య. రాష్ట్ర గవర్నర్ సంహోదారు శ్రీ హెచ్. సి. సరీన్‌ను కలుసుకొని. రాయలసీమలో కరవు పరిస్థితులను వివరించి. ఈ వేసవిలో పరిస్థితి మరింత దయనీయం కాగలదని తెలియజేశారు.

రాష్ట్ర విభజనతో సహా పరిస్థితి గురించి పరిశీలన

ఇందిరకు ఆంధ్ర నాయకుల మధ్యకుచర్చలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 5— ఆంధ్ర నాయకులు ప్రధాని మధ్య నేడు జరిగిన సంధానలో రాష్ట్ర విభజన సమస్యతో సహా రాష్ట్రంలోని పరిస్థితుల గురించి చర్చించారు.

మొదట తెలంగాణా నాయకుడు డాక్టర్ చెన్నారెడ్డితో ప్రధాని చర్చలు జరిపారు. పరిస్థితి గురించి తన అందరాని ఆమె ప్రశ్నించారు. తాను పిలాల్సిన్నట్టుగా తీర్మానం వున్నానని, రాష్ట్ర విభజనతో సహా అన్ని సమస్యలను పరిశీలించగలనని ప్రధాని తనకు హామీ యిచ్చారని డాక్టర్ చెన్నారెడ్డి అన్నారు.

ఇతర విషయాలతోపాటు శ్రీ సూర్యనారాయణ. నాగార్జునసాగర్ జలాలు రాష్ట్రంలో ప్రమాదం చేసిన పనిచేల ఎకరాలలో పంటంతా పిచుదల చేయాలనికూడా ప్రధానిని కోరారు.

పరకాల, ఏప్రిల్ 5— ఇక్కడికి పది మైళ్ళ దూరానవున్న చల్లగరిగె గ్రామంలో ఇటీవల నిర్మాణంలో వున్న దాదిమాలి వ్యక్తి వెంటనే మృతి చెందాడు.

బాబ్ ఏలం అ వ్యక్తి వున్న సమయాన ఈ ప్రమాదం జరిగినది.

ప్రమాదంలో గాయపడిన మరొకరు ఇక్కడి ప్రభుత్వం ఆసుపత్రిలో చికిత్స పొందారు.

భిలాయ్‌లో ప్రదర్శకులపై బాష్పవాయుప్రయోగం

భిలాయ్, ఏప్రిల్ 3— కేంద్ర మంత్రి శ్రీ మోహన్ కుమార మంగళం పుంటున్న హోటల్‌లో ప్రవేశించడానికి ఉద్రిక్తంగా వున్న జనసమూహం యత్నించగా వారిని చెదరగొట్టడానికి పోలీసులు లాఠీచార్జి చేశారు. దాన్నుపయోగించి తూటాలను ప్రయోగించారు.

భిలాయ్ ఉక్కు కర్మాగారానికి చెందిన అయిదువేల సంఘ దాన్ అవగేషన్ వర్కర్లు జరిపిన ప్రదర్శన ఫలితంగా శ్రీ మోహన్ కుమార మంగళం, మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ పి. సి. సేథీ ప్రసంగించవలసిన రాత్రిని రద్దుచేశారు. అందులో కొందరు ప్రదర్శకులు కేంద్ర మంత్రి వుంటున్న హోటల్ పైపు వెళ్ళారు.

జిల్లా కలెక్టరు. పోలీసు సూపరింటెండెంట్ ఒక ప్రకటివివరణాన్ని కేంద్రమంత్రి పట్టకు పంపవలసిందని హోటల్‌వద్దకు చేరుకున్న ప్రదర్శకులు రాష్ట్రప్రభుత్వం ప్రారంభించి హోటల్‌లో ప్రవేశించడానికి ప్రయత్నించారు.

వర్ధమాన దేశాలకు కమ్యూనిస్టు రాజ్యాల ఆర్థిక సహాయం

సోవియెట్ యూనియన్‌కు అగ్రస్థానం

న్యూయార్క్, ఏప్రిల్ 3— వర్ధమాన దేశాలకు సహాయం చేస్తున్న కమ్యూనిస్టు దేశాలలో సోవియెట్ యూనియన్‌కు తొలిగి అగ్రస్థానం లభించింది.

1970 లో మాత్రం ఈ స్థానం చైనాకు లభించింది.

1971 లో వర్ధమాన దేశాలకు సోవియెట్ యూనియన్ 79.1 కోట్ల డాలర్ల సహాయం అందజేయగా. చైనా 49.5 కోట్ల డాలర్లు మాత్రమే చేసింది. 1972లో రష్యా 65.9 కోట్ల డాలర్ల సహాయం చేయగా చైనా సహాయం 28.7 కోట్ల డాలరు మాత్రమే.

1970 లో వర్ధమాన దేశాలకు చైనా సహాయం 78.5 కోట్ల కాగా, రష్యా సహాయం 19.7 కోట్ల డాలర్లు మాత్రమే.

1951 నుంచి ఈ సహాయాన్ని పరిశీలిస్తే 19.0 లో మాత్రమే చైనా అగ్రస్థానంలో వుంది. గత 19 సంవత్సరాలలోను వర్ధమానదేశాలకు సోవియెట్ యూనియన్ 182.4 కోట్ల డాలర్ల సహాయం అందజేయగా. చైనా 234.7 కోట్ల డాలర్లు మాత్రమే ఇచ్చింది.

సోవియెట్ యూనియన్. చైనా. బల్గేరియా. చెకోస్లొవాకియా. తూర్పు జర్మనీ. హంగరీ. పోలాండ్. రుమేనియాలనుంచి వర్ధమాన దేశాలకు మొత్తం 1451.1 కోట్ల డాలర్ల మేరకు సహాయం లభించింది.

ఆసియా. ఆఫ్రికా. లాటిన్ అమెరికాలకు చెందిన 45 దేశాలకు ఈ సహాయం లభించింది.

కమ్యూనిస్టు దేశాలనుంచి సహాయం పొందిన దేశాలలో ప్రథమ స్థానం ఈజిప్టుకు (282.8 కోట్లు), ద్వితీయ స్థానం ఇండియా (183.0కోట్లు) కాగా తృతీయ స్థానం ఇరాన్ (140.2 కోట్లు)కు లభించింది.

జవహర్ భారతి పునఃప్రారంభం

కావలి, ఏప్రిల్ 5— శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయానికి అనుబంధసంస్థ అయిన "జవహర్ భారతి" విద్యాసంస్థను తిరిగి తెరిచినట్లు ప్రిన్సిపాల్ శ్రీ ఎం. పట్టాభిరామిరెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు. అన్ని తరగతులకు ఏప్రిల్ 9 వ తేదీ నుంచి పాఠాలు బోధించడం జరుగుతుందని. విద్యార్థులందరు తప్పనిసరిగా హాజరు కావాలని ఆయన కోరుతున్నారు.

"శాంతిమండలంగా హిందూమహాసముద్రం"

ఇండియా, ఇండోనీసియా సంయుక్త ప్రకటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 3— హిందూమహాసముద్ర ప్రాంతం నుంచి అగ్రరాజ్యాలవల్ల ఉద్రిక్త పరిస్థితిని, వివాదం రేపిన రాంగింపడం ప్రాంతంలో శాంతికి, సుస్థిరతను ఎంతగానో దోహదంచేయగలదని ఇండియా, ఇండోనీసియా ప్రధానులు నేడు ఒక సంయుక్త ప్రకటనలో పునరుద్ఘాటించారు.

భారత విదేశాంగ మంత్రి శ్రీ స్వర్ణ సింగ్, ఇండోనీసియా విదేశాంగ మంత్రి అదం మాలిక్ మధ్య రెండు రోజులుగా జరుగుతున్న చర్చలు నేడు ముగిసిన సందర్భంగా ఈ సంయుక్త ప్రకటన విడుదలైనది.

హిందూమహాసముద్రాన్ని శాంతిమండలంగా వుంచాలని అక్కడి దేశాలు నిర్వర్తించాలని ప్రకటించినవని ప్రకటనలో పేర్కొన్నారు.

ఈ సమస్యపై జరిగిన రెండు రోజుల అభిప్రాయాలు పరస్పరం తెలుసుకోగలిగామని. సమితిలో సమష్టిగా కృషిచేయాలని ఆయా దేశాల వాయకులు అభిప్రాయపడ్డారు.

ఇండియా. ఇండోనీసియా రాజకీయ, ఆర్థిక, సాంస్కృతిక రంగాలలో సహకారం పెంపొందించడానికి ఒప్పందాలు వున్నవని వాటిపుల వివరించారు.

అంతర్జాతీయ పరిస్థితిలో వర్ధిల్లుతున్న మార్పులు. ముఖ్యంగా అమెరికా మధ్యవర్తిత్వాన్ని ప్రశంసించడం కూడా ఈ సమావేశంలో చర్చించారు.

వియత్నాం శాంతి నెలకొల్పడం హర్షం ప్రకటించారు.

హర్యానా అసెంబ్లీనుంచి జనసంఘం సభ్యులవాకౌట్

చండీఘడ్, ఏప్రిల్ 3— హర్యానా విద్యుత్ శక్తిబోర్డు ఉద్యోగం సమ్మెపై ఒక సావధాన తీర్మానాన్ని ప్రవేశపెట్టడం కుదరకపోవడంతో స్పీకర్ తిరస్కరించినందుకు నిరసనగా హర్యానా విధాన సభనుంచి నేడు జనసంఘం సభ్యులు వాకౌట్ చేశారు.

సావధాన తీర్మానానికి సమ్మెకాని, లాకౌట్ కాని ఒక విషయంకాదని. అందువల్ల తాను దానిని తిరస్కరిస్తున్నానని స్పీకర్ చెప్పారు.

సమ్మె గురించి. సమ్మెవల్ల ఏర్పడిన పరిస్థితి గురించి ప్రభుత్వం సభకు తెలియజేయాలని జనసంఘం సభ్యుడు శ్రీ రాధేలాల్. శ్రీ శివరాజ్‌వర్మ వాదించారు.

5.50 లక్షల టన్నుల కిరోసిన్

1973 లో రష్యానుంచి దిగుమతి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 3— 1973 లో సోవియట్ యూనియన్ నుంచి 5.50 లక్షల టన్నుల కిరోసిన్ దిగుమతిచేసుకోనుంది ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ సోవియట్ యూనియన్‌తో సంప్రదింపులు జరిపి [illegible] ఒప్పందం చేయనున్నది. [illegible] ఇండియా [illegible] లోకసభలో చెప్పారు.

[illegible] లో కుదిరిన [illegible] ఒప్పందాలకు ఇవి లోబడి వున్నవని వాటిపుల వివరించారు.

అంతర్జాతీయ పరిస్థితిలో వర్ధిల్లుతున్న మార్పులు. ముఖ్యంగా అమెరికా పరిణామాలను విరు సమీక్షించారు.

వియత్నాం శాంతి నెలకొల్పడం హర్షం ప్రకటించారు.

శ్రీ తాపీ ధర్మారావుకు అస్వస్థత

హైదరాబాద్, ఏప్రిల్ 3— ప్రముఖ రచయిత, సాహితీ విమర్శకుడు శ్రీ తాపీ ధర్మారావు అస్వస్థతతో ఉస్మానియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

బరిశోజుల క్రితం మందంపై పడుకొంటుండగా లోడ ఎముక చిట్లగా వెంటనే ఆసుపత్రిలో చేర్చారు.

గతంలో ఇలాగే ఎముక చిట్లగా రెండు దూపాంపాటు ఆసుపత్రిలో వున్నారు.

ఆసుపత్రిలో శ్రీ ధర్మారావు కోలుకొంటున్నారు.

"జాతీయ స్థాయిలో సమైక్య ప్రతిపక్షం"

అవసరమని శ్రీ నిజలింగప్ప ప్రకటన

బెంగుళూరు, ఏప్రిల్ 3— దేశంలో ఒక సమైక్య ప్రతిపక్షం ఏర్పడాలని పాత కాంగ్రెస్ నాయకుడు శ్రీ నిజలింగప్ప అభిప్రాయం వెలిబుచ్చారు.

పాత కాంగ్రెస్‌లో కలసి జాతీయ ప్రతిపక్షాన్ని ఏర్పాటుచేయడానికి మాజీ జనసంఘ నాయకుడు శ్రీ బల్‌రాజ్ మధోక్. ఉత్కళ కాంగ్రెస్ నాయకుడు శ్రీ బిజూ పట్నాయక్ చేస్తున్న ప్రయత్నాల గురించి అభిప్రాయం అడుగగా. "ఇంకా మేము కలుసుకుని చర్చించవలసి వుంది" అని శ్రీ నిజలింగప్ప చెప్పారు. ఇంతవరకు జాతీయ సమస్యగురించి అంతగా ఆలోచించలేదని అన్నారు.

శ్రీ నిజలింగప్ప నేడిక్కడి పత్రికా గోష్ఠిలో మాట్లాడుతూ పై అభిప్రాయం వెల్లడించారు.

దేశంలో నేడు "రాజకీయ వాతావరణం" అతిగా వున్నదని. పరిణామంగా పై నుంచి క్రింది స్థాయివరకు పరిపాలనలో అవినీతి పెరిగిపోతున్నదని సాగిపోతున్నదని ఆయన అన్నారు.

నేడు అవినీతి పరిపాలనా వ్యవస్థలో పారదర్శకతకు చేరుకోవడం దురదృష్టకర మని శ్రీ నిజలింగప్ప అన్నారు.

"మైసూరు మంత్రులలో మరొకరి గురించి అత్యంత హేయమైన విషయాలు అనేకం నా దృష్టికి వచ్చాయని ఆయన పేర్కొన్నారు.

మైసూర్ మంత్రివర్గంపై పాలకపక్షం ఎం. పి. లు. ఎం. ఎల్. ఎ.లు చేసిన ఆరోపణల గురించి ప్రస్తావిస్తూ శ్రీ నిజలింగప్ప. ఎం. పి. ల చర్చలలో ఒక రహస్యం అన్నారు. "వాటిలేమి చర్చించారో ఎవరికి తెలియదు. ప్రతిదీ గోప్యంగా వుంచడం జరుగుతున్నది" అని అన్నారు.

అన్నా డి.ఎం.కె.లో మరొక ఎం.పి. చేరిక

శ్రీ ఎం. జి. రామచంద్రన్ వెళ్లడి

మద్రాసు, ఏప్రిల్ 3— ప్లాంటేషన్ సభ్యుడు. మాజీ తమిళనాడు మంత్రి శ్రీ ఎం. ముత్తుస్వామి నేడు అన్నా డి. ఎం. కె. పార్టీలో చేరినట్టు ఆ పార్టీ నాయకుడు శ్రీ ఎం. జి. రామచంద్రన్ నేడు తెలియజేశారు.

శ్రీ ముత్తుస్వామి సేలం జిల్లా తిరుచెంగోడు నియోజకవర్గం నుంచి డి. ఎం. కె టికెట్ పై లోకసభకు ఎన్నికయ్యారు.

"శాంతిమండలంగా హిందూమహాసముద్రం"

ఇండియా, ఇండోనీసియా సంయుక్త ప్రకటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 3— హిందూమహాసముద్ర ప్రాంతం నుంచి అగ్రరాజ్యాలవల్ల ఉద్రిక్త పరిస్థితిని, వివాదం రేపిన రాంగింపడం ప్రాంతంలో శాంతికి, సుస్థిరతను ఎంతగానో దోహదంచేయగలవని ఇండియా, ఇండోనీసియా ప్రధానులు నేడు ఒక సంయుక్త ప్రకటనలో పునరుద్ఘాటించారు.

భారత విదేశాంగ మంత్రి శ్రీ స్వర్ణ సింగ్, ఇండోనీసియా విదేశాంగ మంత్రి అదం మాలిక్ మధ్య రెండు రోజులుగా జరుగుతున్న చర్చలు నేడు ముగిసిన సందర్భంగా ఈ సంయుక్త ప్రకటన విడుదలైనది.

హిందూమహాసముద్రాన్ని శాంతిమండలంగా వుంచాలని అక్కడి దేశాలు నిర్వర్తించాలని ప్రకటించినవని ప్రకటనలో పేర్కొన్నారు.

ఈ సమస్యపై జరిగిన రెండు రోజుల అభిప్రాయాలు పరస్పరం తెలుసుకోగలిగామని. సమితిలో సమష్టిగా కృషిచేయాలని ఆయా దేశాల వాయకులు అభిప్రాయపడ్డారు.

ఇండియా. ఇండోనీసియా [illegible] ఆర్థిక, సాంస్కృతిక రంగాలలో సహకారం పెంపొందించడానికి [illegible] కలిగి వున్నవని వాటిపుల వివరించారు.

అంతర్జాతీయ పరిస్థితిలో వర్ధిల్లుతున్న మార్పులు. ముఖ్యంగా అమెరికా మధ్యవర్తిత్వాన్ని ప్రశంసించడం కూడా ఈ సమావేశంలో చర్చించారు.

వియత్నాం శాంతి నెలకొల్పడం హర్షం ప్రకటించారు.

వర్గీకృత ప్రకటన

సవరణ

కంకిపాడు గ్రామ పంచాయతీ

ది 2-4-73 తేదీన ప్రచురించిన పై పంచాయతీ టెండరు నోటీసు ప్రకటనలో చెత్త బండ్లు, మురుగు నీటి బండ్లు లాగుటకుగాను బరిష్టమయిన ఎడ్లను సమకూర్చుటకు 7-4-73వ తేదీకి బదులు 10-4-73వ తేదీ మంగళవారం మధ్యాహ్నం రెండు గంటల వరకు తీసుకొనబడునని సవరించుకొన మనవి.

మరియు సదరు పంచాయతీ పేలం నోటీసులో కంకిపాడు గ్రామ పంచాయతీ పరిధిలోని అన్ని రోడ్ల మార్జినులలో మొక్కలు నాటి పెంచుట 1973-74వ సంవత్సరం దుకు మరల పేరూలు చేసికొను మొదటి ది. 2-4-73 తేదీ శుక్రవారం పొద్దుగ్రం 3 గంటలకు బహిరంగ వేలం చేయబడునని ప్రకటించడమైనది. అందుకు బదులు ది. 10-4-73 వ తేదీ మంగళవారం మధ్యాహ్నం 3 గంటలకు సదరు వేలం జరుపబడునని సవరించుకొన మనవి.

తల నొప్పా?
బలీయమైన
మరియు విశ్వసనీయమైన
అనాసిన్
నొప్పిని నివారణ కల్గిస్తుంది

"నేను తలనొప్పికి ఎల్లప్పుడూ అనాసిన్ తీసుకుంటాను" అని అంటున్నారు శ్రీ పరమేశ్వర్, లండన్‌లోని ఒక టిప్పింగ్ అధికారి.

బలీయమైనది: అనాసిన్‌లో ప్రమాణమంతటా ఎక్కువ మంది డాక్టర్లు సిఫారసు చేసే బాగా నివారక పదార్థాలు బాగా ఉన్నాయి. అనాసిన్ నొప్పినుంచి నిశ్చిత నివారణ కలిగిస్తుంది.

విశ్వసనీయమైనది: శ్రీ పరమేశ్వర్ లాంటి లక్షలాది ప్రజలు అనాసిన్‌నే నమ్ముకున్నారు. అది డాక్టరు ఇచ్చే మందుల చిట్టాపం వలె ఎంతో విశ్వసనీయమైనది.

కలుబులు మరియు పూల వల్ల రలుగు నొప్పులకు, తలనొప్పి, నడుం నొప్పి కంఠరాలు నొప్పులకు మరియు వంటి నొప్పికి బాగా పని చేస్తుంది.

బలీయమైన మరియు విశ్వసనీయమైన
అనాసిన్
భారతదేశపు ఎక్కువ దినపత్రియమైన నొప్పినివారిణి
Regd. User of TM: Geoffrey Manners & Co. Ltd.

వర్గీకృత ప్రకటనలు

ప్రకటన

మాటూరు సూర్యకాంతమ్మ
స్మరణార్థం
మాటూరు సూర్యప్రకాశం

లారీ అమ్మకము

పశ్చిమ గోదావరి జిల్లా కొ-ఆపరేటివ్ మార్కెటింగు సొసైటీ, ఏలూరు వారి 1966 పోర్డు లారీ నెం. A.P.W. 4089 తేదీ 18.4.73 మధ్యాహ్నము 3 గం॥లకు పడమట ఆఫీసు ఆవరణలో బహిరంగ వేలము ద్వారా విక్రయింపబడును. పాట వివరములు ఆఫీసు నూరించెం దెంటుగారితో సంప్రతించి తెలుసుకొన వచ్చును.

(సం) ఎన్.ఎస్. సోమయాజులు
ఏలూరు — డిప్యూటీ రిజిస్ట్రార్-
తి. 2.4.73 — టజిరెస్ మేనేజరు

ప్రకటన

అమలాపురం మునిసిపాలిటీ

అమలాపురం మునిసిపాలిటీలోని రోజువారి మరియు వారపు మార్కెట్లలో 1973-74 సం॥నకు వేలంపాట 12.4.73 తేదీ మధ్యాహ్నం గం॥ 4.00 లకు ఇది వరలో ప్రచురించిన నోటిఫికేషనుకొని వరతుల ప్రకారం మరల జరుపబడును. అదే రోజున 1973-74 సం॥నకు కబేళాలో ఫీజులు వసూలుచేయు హక్కుకూడా వేలం వేయబడును. మిగిలిన వివరములు ఆఫీసు పని చేయువేళలో తెలుసుకొనవచ్చును.

(సం) సి. సత్యనారాయణ.
కమిషనరు మరియు స్పెషల్ ఆఫీసరు.
అమలాపురం మునిసిపాలిటీ

టెండరు నోటీసు

భీమవరం మునిసిపాలిటీకి 1973-74 సం॥ పన్నుల వసూలుకు ఎన్నిక హెల్కు కావలసిన కన్సర్వెన్సీ సామాన్లు, దూడల మేత మరియు ట్రాక్టర్లకు ఆయిల్సు. "మలేరియా బి" ఆయిల్ సప్లయి చేయు నిమిత్తము సీలు వేసిన టెండర్లు తి. 21.4.73 తేదీ సాయంకాలం 4 గం॥ల వరకు కమిషనరు గారి చేగానీ వారి అధికారము పొందిన వారిచేగానీ తీసుకొనబడును. టెండరు ఫారములు. షెడ్యూల్సు రూ. 2/-లు చెల్లించి మునిసిపల్ ఆఫీసులో తీసుకొనవలెను. మిగతా వివరములు ఆఫీసు పనిచేయు వేళలో తెలుసుకొనవచ్చును.

భీమవరం
తి. 3.4.73
సి. సీతారామయ్య,
కమిషనరు,
భీమవరం మునిసిపాలిటీ

టెండరు నోటీసు

ROC. No. 9 73B Dt: 30-3-73

1973-74 వ సంవత్సరమునకు శృంగవరపుకోట గ్రామ పంచాయతీకి ఆఫీసు ఉపయోగము నిమిత్తము సేవనరీ ఆర్టికల్సు పంచాయతీకి చెందిన కన్సర్వెన్సీ ఎడ్డలకు పీడింగు ఆర్టికల్సు మరియు P. H. ఆర్టికల్సు సప్లయి చేయుటకు శృంగవరపుకోట గ్రామ పంచాయతీ కార్యనిర్వాహక అధికారి వారిచే శృంగవరపుకోట పంచాయతీ ఆఫీసువద్ద 18.4.73 తేదీ సాయంత్రము 4.00 గంటలవరకు సీలు వేసిన టెండరు తీసుకొనబడి అదేరోజున పదకు టెండర్లు సాయంత్రం 4 30 గం॥లకు పదకు అధికారిచే పదకు ఆఫీసువద్ద తెరవబడును. టెండరు దాఖలు చేయదలచు ఈ దిగువ పేర్కొనబడిన రీతిని ధరావత్తు గ్రామ పంచాయతీ నిధికి జమ చేయవలయును ఇతర వివరములు గ్రామ పంచాయతీ ఆఫీసునందు తెలుసుకొనవచ్చును.

1. ఆఫీసు ఉపయోగము నిమిత్తము స్టేషనరీ సామాన్లు సప్లయి చేయుటకు కట్టవలసిన ధరావత్తు రూ. 50.00
2. పంచాయతీ కన్సర్వెన్సీ పశువులకు పీడింగు ఆర్టికల్సు సప్లయి చేయుటకు కట్టవలసిన ధరావత్తు రూ. 100.00
3. P H ఆర్టికల్సు సప్లయి చేయుటకు కట్టవలసిన ధరావత్తు రూ 50.00

కె. పకీరు.
కార్యనిర్వాహక అధికారి,
గ్రామపంచాయతీ, శృంగవరపుకోట.

టెండరు నోటీసు

శ్రీ రామా సైనస్ కార్పొరేషన్,
పిఠాపురం. (H.O. బొంబాయి)

APV 8506 రిజిస్ట్రేషను నెంబరు కలిగిన 1966 మోడలు ఎంబాసిడరు కారును కొనుటకుగాను టెండర్లు కోరబడినది. టెండర్లు తే 16-4-73 మధ్యాహ్నం 3.00 గంటలవరకు అంగీకరించబడును అదేదినమునే సాయంత్రం 5.00 గంటల వరకు టెండర్లు తెరవబడును. దరిభాగుదారుడు టెండరు డిపాజిటు రూ 100/- నగదు రూపమునగాని, డ్రాఫ్టు రూపమునగాని పే అర్డరు రూపమునగాని, పిఠాపురంలో పేమెంటు అయితే టెండరుతోపాటు ఎంపవలయును. టెండరు ఫారములు తరువాత సదరు టెండరుదారునకు టెలిగ్రామూలముగా తెలియజేయబడును.

టెండరు ఫారములోని 10 దినములలో టెండరు పైకములో నుండి టెండరు డిపాజిట్ మినహాయించి మిగతా పైకము చెల్లించి పైకాదని తెలియక తీసుకొనవలయును. పైన పేర్కొనబడిన వరతులు 10 దినములలో పైకము చెల్లించని యెడల డిపాజిట్లు కోల్పోవుదురు. పేనేజింగ్ పార్టనరుకు టెండరు భాయపరచుటకుగాని, అంగీకరించుటకుగాని, వాయిదా వేయుటకుగాని తిరస్కరించుటకుగాని, పర్యవేక్షణలు గిలవు. పలయినవారు సదరు కారును మా ఆఫీసువద్ద తనిఖీచేసుకొనవచ్చును.

పేనేజింగ్ పార్టనర్.
30.15.76/A దాదాగార్డెన్స్.
పిఠాపురం-4

'ఆహారదాన్యాల వర్తకుల సవాలును ఎదుర్కొనాలి'

ప్రభుత్వానికి 30 మంది ఎం.పి.ల విజ్ఞప్తి

వచ్చే పంట నుంచి మొత్తం ధాన్యం వ్యాపారం కూడా స్వాధీనం చేసుకోవాలని సూచన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 3 — ఆహారధాన్యాల వర్తకుల సవాలును ధైర్యంగా ఎదుర్కొనాలనీ, వచ్చే పంటలనుంచి మొత్తధాన్యం వ్యాపారం కూడా స్వాధీనంచేసుకోవాలనీ 30 మంది కాంగ్రెస్ పార్లమెంటు సభ్యులు నేడు ప్రభుత్వానికి దృఢంగా విజ్ఞప్తిచేశారు. దేశదక్షిణ విభాగాలలో క్రింద్రీభవించి వున్న ఆహారధాన్యాల వర్తకులనిగిడంగుటను స్వాధీనం చేసుకోవాలని కూడా వారు ఒక సంయుక్త ప్రకటనలో కోరారు.

ఈ ప్రకటనపై సంతకాలు చేసినవారిలో శ్రీయుతులు కె. డి. మాళవీయ, ఎస్. ఎ. కాదర్, శశిభూషణ్, సత్యపాల్ కపూర్, దర్బారీసింగ్, అమృత్ నహాతా, వైలార్ రవి, బి.పి. మౌర్యా, అమర్‌నాథ్ విద్యాలంకార్, ఆర్. కె. విస్వా, డి. సి. గోస్వామి వున్నారు.

గత వారం జరిగిన భారత వాణిజ్యమండల సమాఖ్య 46 వ సమావేశంలో చర్చల సారిని వారు తీవ్రంగా విమర్శించారు. ఆహారధాన్యాల రోలు వ్యాపారం జాతీయం చేయవలసి వుందనీ, ఆహారధాన్యాల వర్తకుల సంఘం సమావేశ చర్చలను కూడా వారు విమర్శించారు.

ఈ వర్తకులు పరిపాలనను స్తంభింపజేసి ఆర్థిక వ్యవస్థలో గందరగోళం సృష్టించాలనీ, వినిమయదారుల ప్రయోజనాలను దెబ్బతీయాలనీ చూస్తున్నారనీ ఆ ప్రకటనలో ఆరోపించారు.

పార్టీ పక్షాలకు ఈ మితవాదవర్గాలు పెద్ద పీటను ప్రజల అసమతితో గమనించాలనీ ఈ పార్లమెంటు సభ్యులు కోరారు.

కొత్తపార్టీ ఏర్పాటుకు వేర్పాటు కాంగ్రెస్ వాదులతో సహకారం

శ్రీ లచ్చన్న ప్రభృతులకు శ్రీ సి. వి. రె. రావు సూచన

కాకినాడ, ఏప్రిల్ 5 — కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి, ప్రత్యేకాంధ్ర రాష్ట్ర సాధన కోసం ప్రజాస్వామ్యబద్ధంగా పోరాడడానికొక కొత్త పార్టీ ఏర్పాటుకు వెర్పాటువాద కాంగ్రెస్ లెజిస్లేటర్లు, ఇతర నాయకులు ప్రయత్నిస్తున్న తరుణంలో వారికి మద్దతు విశ్వవల్సిన నైతిక, రాజకీయ బాధ్యత శ్రీ లచ్చన్న, శ్రీ పట్టాభి ప్రభృతులకు లేదా అని కాకినాడకు వచ్చిన శ్రీ సి. వి. రె. రావు ప్రశ్నించారు.

ఆయన ఒక ప్రకటనచేస్తూ ప్రజల ఇక్కట్లను, జేబు సంస్థలను పిడివిపెట్టకుండా ప్రత్యేకాంధ్ర కోసం, ఆంధ్ర ప్రజల ప్రయోజనాల పరిరక్షణ కోసమే రామపుట్టినట్టు మాట్లాడడం ఏమి సబబు అని అయన ప్రశ్నించారు.

ప్రత్యేకాంధ్ర పోరాటాన్ని డిసెంబర్‌లో ప్రారంభించినప్పుడు కొన్ని అవాంఛనీయ శక్తులు ఉద్యమంలో ప్రవేశించి కేంద్ర కార్యాచరణ నిమిత్తి చోటు చేసుకున్నాయనీ, వియోగదలరే వ్యవహారమూ మార్చి నెలలో కొందరు రెజిస్లేటర్ల పై ఘెరావులు నిర్వహించి బ్యుతాన్ని తీకి కారకులయారనీ అయన ఏమర్శించారు.

శ్రీ లచ్చన్న ప్రభృతులు కూడా తమ పార్టీల నుంచి బయటకు వచ్చి ప్రత్యేకాంధ్రకోసం సమైక్యంగా పోరాడడానికి కొత్త పార్టీ ఏర్పాటు ప్రయత్నంలో సహకరించాలని అయన సూచించారు.

శ్రీమతి గాంధి విరంజళ పాలనపై దీర్ఘకాలిక పోరాటం జరపాలని అయన అన్నారు.

నిడదవోలులో శ్రీ గోయెంకాకు సన్మానం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

నిడదవోలు, ఏప్రిల్ 5 — జిల్లా గవర్నర్‌గా ఎకగ్రీవంగా ఎన్నికైన లయన్ శ్రీ వి. పి. గోయెంకాకు సన్మానం జరిపే నిమిత్తం నిడదవోలు లయన్స్ క్లబ్ సమావేశం జరిగింది. లయన్ రాజారావు ముఖ్య అతిథికి స్వాగతం చెప్పారు. శ్రీ వి. లక్ష్మీపతి ముఖ్య అతిథిని పరిచయం చేశారు.

శ్రీ గోయెంకా సన్మానానికి సమాధానం చెబుతూ నిడదవోలు లయన్స్ క్లబ్ గొప్ప సేవ చేసిందని పేర్కొన్నారు.

శ్రీ బి. సీతారామారావు వినోదిక చదివారు. షేక్ మీరా మొహియుద్దీన్ వందన సమర్పణ చేశారు.

వంటిగామ, ఏప్రిల్ 5 — స్థానిక ఎస్. టి. అర్. కాలేజి విద్యార్థి కార్యాచరణ సమితి కార్యదర్శి శ్రీ ఎం. నాగభూషణరావు నేడొక ప్రకటనచేస్తూ మొన్న సమైక్యతావాదుల ఊరేగింపు సందర్భంగా ప్రత్యేకవాదులైన విద్యార్థులను అరెస్టు చేశారని పేర్కొంటూ, అందుకు తమ నిరసనను వ్యక్తపరిచారు.

ఆంధ్రప్రదేశ్ పార్టీ అధ్యక్షుడు, వాణిజ్య మంత్రిత్వశాఖ కొత్త అధ్యక్షుడు శ్రీ సి. వి. విశ్వనాథస్వామి

జూలై వరకు 300 స్పెషల్ రైళ్ళు

వేసవిలో ప్రయాణీకుల రద్దీని తట్టుకునేందుకు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 3 — వేసవిలో ప్రయాణీకుల రద్దీని తట్టుకునేందుకుగాను రైల్వేలు జూలై వరకు సుమారు 300 ప్రత్యేక రైళ్ళను నడుపుతున్నాయి

వీటిలో 66 డీజిల్ రైళ్ళు వుంటాయి మద్రాసు - న్యూఢిల్లీ మధ్య కూడా ఈ స్పెషల్స్ నడుస్తాయి.

కరవదిలో నాటిరాల పోటీలు

కరవది, ఏప్రిల్ 5 — స్థానిక ప్రకాశం నాటక కళాపరిషత్తు వారి ఆధ్వర్యాన ద్వితీయ నాటికల పోటీలను వచ్చే నెల రెండవ వారంలో జరుపుతారు దరఖాస్తులు చేరవలసిన చివరి తేది ఈ నెల 20.

వివరాలను "కార్యదర్శి, ప్రకాశం నాటక కళాపరిషత్, కరవది, ఒంగోలు తాలూకా, ప్రకాశం జిల్లా, చిరునామా నుంచి పొందవచ్చు."

ఉపఖండంలో సమస్యల పరిష్కారానికి చొరవ

ఇండియా అభిప్రాయాలను ప్రధాని శ్రీమతి గాంధి తమ లేఖలో ముజిబ్‌కు వివరించారట

ఢాకా, ఏప్రిల్ 3 — ఇండో - పాక్ యుద్ధానంతరం ఉపఖండంలో ఏర్పడిన సమస్యలను పరిష్కరించడానికి తీసుకోవలసిన కొత్త చొరవగురించి ఇండియా అభిప్రాయాలను ప్రధాని శ్రీమతి గాంధి బంగ్లాదేశ్‌కు తెలియచేసినట్టు తెలుస్తున్నది.

ప్రధాని తమ అభిప్రాయాలను తమ ప్రతినిధి శ్రీ పి. ఎన్. హక్సార్ ద్వారా ఎంపిన లేఖలో బంగ్లాప్రధాని షేక్ ముజిబ్‌కు తెలియచేశారు.

ప్రధాని లేఖలోని అంశాలు ప్రకారం హక్సార్ బంగ్లా నాయకులతో చర్చలు జరుపుతున్నారు.

హక్సార్ నేడు రెండవ దఫా బంగ్లా విదేశాంగమంత్రి దాక్టర్ కమాల్‌హొస్సేన్‌తో 90 నిమిషాలు చర్చలు జరిపారు.

ఉపఖండంలో శాంతి పరిస్థితి. ఉభయ దేశాలకు చెందిన సమస్యలను చర్చిస్తూన్నట్టు అయన తెలిపారు.

అయితే చర్చల వివరాలను తెలుపడానికి హక్సార్ నిరాకరించారు.

ఢాకా చర్చల అనంతరం ఇస్లామాబాద్ చేస్తే ప్రతిపాదన వుందా అని విలేకరులు ప్రశ్నించగా, లేదని అయన జవాబిచ్చారు.

నేటి చర్చలలో ఇండియా డిప్యూటీ హైకమిషనర్ శ్రీ సుదీందర్ కూడా హక్సార్ వెంట వున్నారు.

శ్రీకాకుళం జిల్లాలో గిరిజనాభివృద్ధి కార్యక్రమాలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

శ్రీకాకుళం, ఏప్రిల్ 5 — శ్రీకాకుళం గిరిజన అభివృద్ధి సంస్థకు కేంద్ర ప్రభుత్వం రూ. 1.50 కోటు కేటాయించిన 1.50 కోటు కలుపు. ఇందులో 50 లక్షలు జూడుచేసింది ఈ మొత్తాన్ని గిరిజన ప్రాంతాలలో రోడ్ల నిర్మాణానికి వినియోగిస్తారు.

ఉదయపురం, సీతంపేట, కొరుపాంల నుంచి పాడి, సంతపదురం, ఎరగొట్టి గ్రామాలకు మూడు రోడ్ల నిర్మాణానికి సంకల్పించారు.

వీటిలో గిరిజన సంస్థ ఇంతవరకు ఎనిమిది రోడ్ల నిర్మాణానికి పథకాలు మంజూరు చేసింది. మూడు రోడ్లు నిర్మాణం పూర్తి కావస్తున్నది.

నీటి పారుదల సౌకర్యాలకు కొంత ప్రాంతాలలో చెరువులను వినియోగించుకొనవారికి ఒక ఎకరం రూపాయి చొప్పున గిరిజన నాభివృద్ధి సంస్థ ప్రాథమికంగా ఆర్థిక సహాయం చేస్తుంది. ఈ పథకాలను ఆర్థిక సహాయ శ్రీ సి. ఎస్. రావు విలేకరులతో చెప్పారు.

ఇంతవరకు 52 చెరువులను బాగుచేశారు వీటికొసం 10 లక్షల వ్యయంతో ఎకరాలను రూపొందించారు.

వచ్చే ఎండాకాలంలోగా కనీసం చెయి ఎకరాలు సాగులోకి తేవాలని గిరిజనాభివృద్ధి సంస్థ భావిస్తున్నది.

వచ్చే ఖరీఫ్ సీజనులోగా ఆరువేల ఎకరాలకు అదనంగా నీరు అందేలా చూస్తారు. పిన్నలు, ఎదురుగా 50 శాతం సబ్సిడీ, 50 శాతం బ్యాంకు లోనులు అందిస్తారు.

ఆర్థిక సమస్యల నుంచి ప్రజల దృష్టి మళ్ళింపు

ఆంధ్రోద్యమం ఉద్దేశమని శ్రీ ఎన్.వి. కృష్ణారావు విమర్శ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

నెల్లూరు, ఏప్రిల్ 5 — ప్రజలపై నున్న ఆర్థిక సమస్యలనుంచి ప్రజల దృష్టిని మళ్ళించడానికే ప్రత్యేకాంధ్రోద్యమం ఉద్దేశించబడిందని కాంగ్రెస్ నాయకులు నెల్లూరులో జాతీయ కార్యదర్శి శ్రీ ఎన్. వి. కృష్ణారావు ఇక్కడ ఒక బహిరంగసభలో మాట్లాడుతూ చెప్పారు.

దూరదృష్టిలేని, అదోపదార్థాలు కొరవ వ్యాపారం స్థాపించాలంటే అడ్డుగా యిరుకు చట్టాలు అమలు సమగ్రపరిచేస్తులను వారోని ప్రయత్నంలో సహకరించడంలేదని అయన చెప్పారు. పన్నుల పెంపుదల విద్యార్థులకు ఇచ్చే చోరు. యూనివర్సిటీ రైజేషన్లను ప్రోత్సాహపరచ ఆరోపించడంలో దోరిమయ్యే ప్రభుత్వాన్ని నాశనం చేస్తుందని అయన విమర్శించారు

ఏ ఆర్. కాలేజి ప్రాంగణం లోయలు ఎస్. పి. రామయ్య కె. వెంకటరెడ్డి రాష్ట్ర సమస్యలను కొనాడవలసిన అవసరాన్ని వివరించారు. శ్రీ ఎం. పట్టాభి రామిరెడ్డి ఈ సభకు అధ్యక్షత వహించారు. జిల్లా యువజన కాంగ్రెస్ కన్వీనర్ శ్రీ కె. నాగేశ్వర్, రెడ్ వర్కర్స్ యూనియన్ సెక్రటరీ శ్రీ రామస్వామి ప్రసంగించారు నెల్లూరు జిల్లా కాంగ్రెస్ సోషలిస్టు పార్టీ వారు ఈ సభను ఏర్పాటు చేశారు.

ఎలిమెంటరీ విద్యకు ప్రత్యేకంగా యూనిట్

కేంద్ర మంత్రిత్వ శాఖ నిర్ణయం: అయిదవ ప్రణాళికాంతానికి నిర్బంధ ప్రాథమిక విద్య

న్యూఢిల్లీ, ఏప్రిల్ 3 — అయిదవ ప్రణాళికాంతానికి పిల్లల పాఠశాలలో 6-11 సంవత్సరాల వయస్సు మధ్యగల వారి చేరికను నూటికి నూరుశాతం సాధించడానికి కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ పథకాలను రూపొందిస్తున్నది.

ఈ విషయాన్ని విద్యామంత్రిత్వ శాఖ 1972-73 వార్షిక నివేదికలో తెలిపారు.

కేవలం ఎలిమెంటరీ విద్యపై వ్యవహారాలను చూసేందుకు మంత్రిత్వశాఖ ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటుచేస్తున్నది.

వచ్చిన ప్రణాళిక అంటుకు 90 శాతం మంది పైమరీ పాఠశాలల ఉపాధ్యాయులు అనుగుణంగా ఉన్నారని, నివేదికలో తెలిపారు.

నూటికి నూరుశాతం నమోదు ప్రతిపాదికన కేంద్రం రాష్ట్ర, కేంద్ర పాలిత ప్రాంతాలకు అనేకం 80 శాతం మంది పైమరీ టీచర్లను ఎంపికచేసి పని కూడా పెట్టారు.

పాఠశాలల స్థాయిలో పైన్సు బోధన పునర్వ్యవస్థీకరణ, అభివృద్ధికి సంబంధించి దక్షిణాసియా దేశాల నోడల్ సెంటర్ ఒక మినీ యిదా ఏర్పాటు ప్రణాళికను ప్రభుత్వం అన్ని రాష్ట్ర విద్యా సంస్థలకు తెలియజేశారు అని నివేదికలో తెలిపారు.

ఈ పథకం గురించి కేంద్ర బృందం ఒకటి రాష్ట్ర విద్యా శాఖాధికారులతో చర్చిస్తుంది.

ఈ పథకం ప్రకారం పాఠశాలలను ఎన్నికచేయడానికి అర్హతగల పైన్సు టీచరు వున్న వారిలో ఎన్నికచేసుకోవలసిందిగా కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాలను సలహా ఇచ్చింది.

ఉన్నత విద్యా రంగంలో చేపట్టిన పెద్ద అభివృద్ధి కార్యక్రమం. షిల్లాంగ్‌లో కేంద్ర విశ్వవిద్యాలయం నెలకొల్పడానికి సంబంధించి ఒక పథకం త్వరలో పార్లమెంటులో ప్రవేశపెడతారు. ఈ విశ్వవిద్యాలయం ఈశాన్య ప్రాంతం అవసరాలను పరిష్కరిస్తుంది.

విశ్వవిద్యాలయం గ్రాంట్స్ కమిషన్ తన కార్యక్రమాలను మరింత ఉన్నతం చేసినట్టు కూడా నివేదికలో పేర్కొన్నారు.

పాంతేకర విద్యకు సంబంధించి నివేదికలోని కేంద్రం చేసిన వ్యయం ప్రణాళికలోని నాలుగు సంవత్సరాలలో సంతృప్తికరంగా వుందని నివేదిక తెలియచేసింది.

అమలాపురం, విశాఖపట్నం మధ్య రాత్రి ఎక్స్‌ప్రెస్ బస్సు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

అమలాపురం, ఏప్రిల్ 5 — రాత్రి రోజు రవాణా సంస్థ అమలాపురం, విశాఖపట్నం మధ్య రాత్రి ఎక్స్‌ప్రెస్ బస్సు సర్వీసు ప్రారంభించారు.

ప్రారంభోత్సవ సభకు ఆర్. డి. టి. శ్రీ ఎస్. మదన్ మోహన్‌రెడ్డి అధ్యక్షత వహించారు.

ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ శ్రీ కె. ఆనన్ స్వాగతం చెప్పారు. ఈ బస్సు అమలాపురం రాత్రి ఎనిమిది గంటలకు బయలుదేరి కాకినాడ మీదుగా విశాఖపట్నం చేరుతుంది. తిరుగు ప్రయాణం ఉదయం 6 గంటలకు చేరుతుంది.

విజయవాడ, ఏప్రిల్ 5 — కృష్ణాజిల్లా బందరు తాలూకా ముప్పర్లు గ్రామంలో 1970 నుంచి 73మే నెల ఎనిమిదవ తేదీవరకు రేణుకా దేవస్థాన స్వామి కృష్ణానందగిరి అధ్యక్షతన శ్రీ పోతనాచార్య మహామండలి జరుగుతున్నది.

రాజ్యాంగం తొమ్మిదవ షెడ్యూల్‌లో ఆంధ్రప్రదేశ్ సీలింగ్ చట్టం చేర్పు

నిర్ణయంకోసం రాష్ట్ర ప్రభుత్వం నిరీక్షణ

హైదరాబాద్, ఏప్రిల్ 3 — రాష్ట్రంలో భూసంస్కరణల చట్టాన్ని అమలుజరిపేందుకు చర్యలు తీసుకునేందుకు వీలుగా భారత రాజ్యాంగం తొమ్మిదవ షెడ్యూల్‌లో ఆంధ్రప్రదేశ్ భూసంస్కరణల చట్టాన్ని ఎప్పుడు చేర్చనున్నారా అని రాష్ట్ర ప్రభుత్వం ఎదురుచూస్తున్నది.

వ్యవసాయ కమతాల గరిష్ఠ పరిమితిని తగ్గిస్తూ వున్న చట్టాన్ని గత సెప్టెంబర్‌లో రాష్ట్ర శాసనసభ ఆమోదించింది. దీనికి 1972 డిసెంబర్ 31న రాష్ట్రపతి ఆమోదముద్ర కూడా లభించింది.

చట్టాన్ని ఎవరూ కోర్టులలో సవాలుచేయకుండా తొమ్మిదవ షెడ్యూల్‌లో చేర్చాలని రాష్ట్ర ప్రభుత్వం సూచించినట్టు తెలుస్తున్నది. ఈ ఎత్తు జరగకపోతే, ప్రాథమిక హక్కులకు భంగం వాటిల్లినదన్న పేరుతో చట్టాన్ని సవాలుచేయడానికి అవకాశం వుంది.

రాష్ట్ర ప్రభుత్వం సూచనతో కేంద్రం ఏకీభవించింది కాని, కోర్టు పరిధి నుంచి తప్పించడానికి ఇలా ప్రతి చట్టాన్ని రాజ్యాంగంలో షెడ్యూల్ క్రింద పేర్కొనడం వల్ల ఇతర రాష్ట్రాలు చట్టాలు కూడా పూర్తి అయ్యేంత వరకు కేంద్రం వేచి వుండాలా అన్నది తెలియడం లేదు.

రాష్ట్రపతిచే 76 మందికి అవార్డులు

71 యుద్ధంలో అమిత ధైర్యం ప్రదర్శించినందుకు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 3 — పాకిస్తాన్‌తో 1971లో జరిగిన యుద్ధం సందర్భంగా అమిత ధైర్యసాహసాలు ప్రదర్శించినందుకు రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి నేడు రాష్ట్రపతి భవన్‌లో జరిగిన ఉత్సవంలో 76 మంది రక్షణ శాఖ ఉద్యోగులకు, పౌరులకు అవార్డులు ప్రదానం చేశారు.

వారిలో ఒకరికి మహావీరచక్ర, ఎనిమిది మందికి కీర్తిచక్ర, ఒకరికి సేనా పతకాలు, 22 మందికి అతి విశిష్ట సేవా పతకాలు, 26 మందికి వీరచక్రాలు, 18 మందికి సూర్యచక్రాలు లభించాయి.

సరికొత్త సంస్థలలో బోనస్ సమస్య

సుప్రీంకోర్టు తీర్పు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 3 — కొన్ని వరతులను నెరవేర్చడానికి ఇష్టపడే ఎడంలో కొత్తగా నెలకొల్పిన సంస్థలు 1973 బోనస్ చట్టంలోని 10, 11 సెక్షన్‌లకింద కనిష్ఠ గరిష్ఠ వేతనాలు చెల్లించ నవసరం లేదని సుప్రీంకోర్టు నేడు తీర్పు ఇచ్చింది.

అఖిల భారత అంకెల పోటీ

ఎంట్రీ ఫీజు లేదు — మీరు బహుమతి గెలుపొందగలరు.

వెయ్యికి పైగా బహుమతులు పంచబడును.
జాగ్రత్తగా చదివి, తెలివిగా పరిష్కరించితే అదృష్టం మీ కొరకు బహుమతిగా ఎదురుచూస్తూ వుంటుంది

మొదటి బహుమతి : న్యూ టెలివిజన్ సెట్. 2వ బహుమతి : అయిదువందలు. ఆల్ వరల్డ్ వెదర్‌ప్రూఫ్ గోల్డెన్ ట్రాన్సిస్టర్లు. రన్ రు. 260/-. మూడవ బహుమతి : అయిదు వందలు. ఆలిండియా ట్రాన్సిస్టర్లు. హై మీడియం వేవ్‌తో రు. 180/-

మీరు చేయవలసినది?

8 నుంచి 16 వరకు గల అంకెలను నిలువుగా, అడ్డముగా, అయిదూలుగా ఎటు కూడినా మొత్తము 36 వచ్చునట్లు ఒక అంకెను ఒకేసారి ఉపయోగించి పై బాక్సులను పూరించవలయును.

ఎంట్రెన్స్ ఫీజు: ఎంట్రీ ఫీజు లేదు. — ఇది పాప్యులారిటీ పోటీ మాత్రమే.

ఆఖరి పోస్టింగ్ తేదీ: 18-4-73. ఫలితం తేదీ: 21-4-73

సహాయము కొరకు 33 మొత్తము గల నమూనా.

10	15	8
9	11	13
14	7	12

పోటీకి నిబంధనలు: (1) నాదా కాగితము ఉపయోగించారి. (2) సవరణలు, దిద్దుబాటు ఎంట్రీలు అంగీకరించబడవు. (3) ప్రమోటర్ తీర్మానము భాయమైనది. మరియు బట్టబయలుగా వ్యాయమైనది. ఈ పోటీ విషయములో ఇది ఒక మంచిమైన దారతు. (4) ఎంట్రీల యొక్క చక్రము మా అఫిషియల్ వీల్సాల్యూషన్‌తో పరిపోల్చి భద్రతంగా చూపబడును. నగదుగా బహుమతి ఇవ్వబడదు. (5) మొదటి బహుమతి (1) అఫిషియల్ సొల్యూషన్‌తో సరిపడుగా వున్నట్లు కనుగొనబడిన దానికి ఇవ్వబడును (6) రెండవ బహుమతి (1) పైన అడ్డముగావున్న రెండు వరుసలలో సమానముగా వున్నదానికి ఇవ్వబడును (7) మూడవబహుమతి: మా అఫిషియల్ సొల్యూషన్‌తో ఏ వరుసలోనైనా, సంఖ్యలోనైనా సమానముగా వున్నదానికి ఇవ్వబడును. (8) బహుమతి పొందినవారికి పోస్టేజి, ప్యాకింగ్, ఎగ్జెస్సు ఫీజు వగైరా చెల్లించుటకు తెలియచేయబడును. (9) బహుమతి గెలుపొందినవారు అందరూ పైన తెల్పిన ఇద్దరులతో కూడా ట్రాన్సిస్టర్లు ఐదిరిలో సరిగా చెల్లించారు. మరియు మా నిబంధనలను, పరతులను తీరిచి వుండారు. (10) పరిశీలనలు ఎక్స్‌ప్రెస్ రెజిస్టర్ పోస్టులద్వారా పంపారు. (11) ఒక కుటుంబము ఒక బహుమతి మాత్రమే పంపారు. (12) అడ్రసు ఇంగ్లీషు లేదా హిందీలో వ్రాయారు. (13) కవరింగ్ లేక నిబంధనల రాసీ భవిష్యత్తులో ఉపయోగార్థము ఉంచుకోండి. (14) ఆఖరి పోస్టింగ్ తేదీ చూచుకొనే హక్కు ప్రమోటర్లు రిజర్వు చేసుకొనియున్నారు.

Director - Contest Department
RADIO SYNDICATE
SHANKAR NAGAR, DELHI-51.

కవుతరం గ్రామ పంచాయతీ టెండరు నోటీసు

కృష్ణాజిల్లా కవుతరం గ్రామ పంచాయతీకి కావలసిన రూ క్రింది R.C.C. తూములు సప్లయి చేయుటకుగాను, గవర్నమెంటువారిచే అప్రూవ్ చేయబడిన వారివద్ద నుంచి సీలు టెండర్లు తి. 21-4-73 వ తేదీ సాయంత్రం 4.00 గంటలవరకు కవుతరం గ్రామ పంచాయతీ ఆఫీసులో ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారిచే తీసికొనబడును ప్రతి టెండరుదారు రూ. 50/-లు ధరావతు చెల్లించవలయును. పూర్తి వివరములు కవుతరం గ్రామ పంచాయతీ ఆఫీసులో తెలుసుకొనవచ్చును.

1. R.C.C తూములు (మెషిన్ మేడ్)
   6" డయామీటరు — 1' డయామీటరు — 10
2. డిటో — 9 అంగుళములు .. — 30
3. డిటో — 6 " " — 20

ఎస్. వీరాంజనేయులు
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.
తి. 3-4-73.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము నోటీసు

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియచేయునది. ఏమనగా ఖమ్మం జిల్లాలోని తాలూకా ఆఫీసులలో ఈ క్రింది ఆహారధాన్యములను 1973-74 వ సంవత్సరమునకు అమ్మదలచుటకుగాను సీలు టెండర్లు యివ్వవలసినదిగా కోరబడుచున్నారు. టెండర్లు 18-4-73 బుధవారం మధ్యాహ్నము 4-00 గంటలకు బహిరంగపరచబడును.

1. ప్రొవిజన్సు, మరియు ఆయిల్ స్టోర్స్.
2. పాలు, పెరుగు, మీగడ
3. రొట్టె, డబుల్ రొట్టె, బిస్కట్లు.
4. మాంసము, గ్రుడ్లు, చేపలు, కోళ్ళు.
5. టొమాటాలు.
6. పండ్లు.
7. బొగ్గు మరియు కట్టెలు.

టెండర్లు జిల్లా వైద్య మరియు ఆరోగ్యాధికారి సమక్షంలో 18-4-73 తేదీ సాయంత్రము అయిదు గంటలకు తెరవబడును.

టెండరు నిండియిచ్చిన ఫారములో దాఖలు చేయవలసియుండును. ఫారముపై పాయింటుకు రూ. 3/- అయిదు రూపాయలు చొప్పునద్వారా జమకట్టి పైనుదహరించిన ఆఫీసులందు పొందవచ్చును.

అన్ని వివరములు ఆఫీసులో తెలుసుకొనవచ్చును.

డాక్టరు వి. కృష్ణారావు.
జిల్లా వైద్య మరియు ఆరోగ్యాధికారి. ఖమ్మం.

మండపాక గ్రామ పంచాయతీ టెండరు నోటీసు

తణుకు తాలూకా మండపాక గ్రామ పంచాయతీ ఎరియాలో ఈ గ్రామ రెండు పరచిన పనులు చేయుటకున్ను. మరియు ఈ దిగువ తెలియపరచిన పొడవునకు పగిరా పనులు చేయుటకు వి. 18-4-1973 వతేదీ సాయంత్రం 4.00 గంటలవరకు సీలువేసిన టెండర్లు ఈ గ్రామ పంచాయతీ కార్యనిర్వాహణాధికారిచే తీసుకొనబడును. ఇతర వివరములు ఆఫీసు పనిచేయు వేళలో తెలుసుకొనవచ్చును.

వ. నెం.	పనుల వివరము	ఎస్టిమేటు మొత్తం	ధరావతు	ధరావతు జిల్లాలో ధరావతు
1.	సత్యవాడ డ్

"స్త్రీ" చిత్రంలో చంద్రకళ పాల్గొన్న ఒక సన్నివేశం

చిత్రసమీక్ష : స్త్రీ

వరుసగా చిత్రాలు చాలా అడపదడపా వస్తున్న ఈ కాలంలో ఒక చక్కని చిత్రాన్ని అందించడంలో పూర్తిగా కృతకృత్యులయ్యారు శ్రీ పద్మా మూవీస్ వారు.

కోటికి పడగలెత్తిన లక్ష్మీపతికి ఇద్దరు ఆడపిల్లలు. పెద్ద కూతురు తండ్రి అహంభావ, అహంకారాలకు పుట్టికి పుట్టుకుంది. అయితే, రెండో కూతురు విధవ మాత్రం అందుకు పూర్తిగా విరుద్ధం. నీరుడు కాస్త్రి కాలు కాదు., తండ్రితో పుట్టణపడి.. తమ మిల్లు వాచ్‌మన్ రంగయ్య కొడుకు, కాలేజీలో తన సహపాఠి అయిన చంద్రాన్ని పెళ్ళి చేసుకొని.. నిజమైన ప్రేమకు అస్తుడు. అంతస్తులు అడ్డుగోడలు కావని నిరూపించింది. అదంపతుల ప్రణయ పరీక్షలో చిన్నారి శోధ.. అయితే, విచిత్రం తల్లిప్రమేయం మరగాంతు గొడ్డలి పెట్టయిన కలిమిని ద్వేషించి. లేమిని అలింగనంచేసుకుని. కలో గంజో కాగుతూ మనసున్న వ్యక్తి సాంగత్యంలో సంతృప్తికరమైన జీవితాన్ని అనుభవిస్తుంటే ఆమె దక్కాన్ని వదుకు పుట్టిన శోధ మాత్రం చిన్నతనంనుంచి తన పేదరికాన్ని ద్వేషించింది. లేదిదాకోపం అంగిలార్చింది.

అపిల్లల జీవితాలతో ఆటలాడుకుంటూ వాళ్ళను అట్ట బొమ్మలుగా ఉపయోగపరచుకునే ఆనంద్‌కుమార్ శోధను లోబరుచుకోటానికి ఎన్నో ప్రయత్నాలు చేశాడు. డబ్బు మీద మోజు ఎక్కువ శోధ డబ్బు పుక్కలంగా వున్న ఆనంద్‌కుమార్‌కు భార్యగా వున్న వనజారాన్ని. కంపోజ్ చేసి. చిత్రీకరించిన దృశ్యాలు దర్శకుని ప్రతిభను, పండిపోయిన ప్రజ్ఞా ఒకేషాలను చక్కగా వివరించి చెప్పాయి. కార్మిక ఉద్యమం పరాకాష్టను అందుకున్న ఎందర్శంలో-పర్శకులుహూసిన వేడ్డు,ఓడ్పు ఎంతో హృద్యంగా వున్నాయి. సూటంగా చెప్పాలంటే, "స్త్రీ" చిత్రం ప్రత్యేకాత్మ కిరీటంలో కలికి తురాయి.

ప్రముఖ రచయిత శ్రీ రావికొండ విశ్వనాథశాస్త్రి సమకూర్చిన సంభాషణలు చిత్రానికి హైలైట్.

ప్రముఖ సంగీత దర్శకులు శ్రీ కె. వి. మహదేవన్ వీనులవిందైన సంగీతాన్ని సమర్పించారు.

ముఖ్యంగా 'స్త్రీ' చిత్రం చంద్రకళలో అంతర్వాహినిగావున్న కళాప్రతిభలను పెలుగులోనికి తెచ్చేందుకే నిర్మింపబడిందన దంలో అతిశయోక్తి కిలేదు.

ఉత్తర దక్షిణ ధృవాల కారతమ్యం గల రెండు విరుద్ధమైన పాత్రలను. అపూర్వంగా పోషించి. నెభాష్ అనిపించుకుంద సడంలో అతిశయోక్తి లేదు. ముఖ్యంగా తల్లి నిర్మల పాత్రలో ఆమె జీవించింది.

హీరోగా చిత్రపటంలో ప్రవేశించి విలక్షణగా ఈ మధ్యయుగంలో స్థిరపడ్డ కృష్ణరాజు మళ్ళీ ఒక పెడపువూలా వెలిగాడు. విద్యార్థినాయకుడుగా, ప్రేమికుడుగా,కార్మిక నాయకుడుగా చివరలో అంగీకారంతుడైన తండ్రిగా కృష్ణంరాజు ఉదాత్తమైన నటన ప్రదర్శించాడు.

ఆనంద్‌గా చంద్రమోహన్ కేర్‌ఫ్రీగా నటించాడు. అపిల్లల వెంటపడే అబ్బాయిగా నటన అతి సహజంగావుంది.

రాజారావుగా కె. శేషగిరిరావు చక్కగా నటించాడు. కొన్ని కొన్ని చోట్ల హాలీవుడ్ నటుల హావభావాలు కనిపించాయి. అవకాశాలు వస్తే చక్కగా రాణించగలనని నిరూపించాడు.

లక్ష్మీపతిగా భూపాళ అ పాత్రలోవుండే అహంభావాన్ని. క్రోధాన్ని చక్కగా అభినయం చేసుకున్నాడు.

ముఖ్యంగా కొత్త నటుడు సత్యనారాయణదీక్షిత్ ఉదాత్తమైన పాత్రను చక్కగా అర్థంచేసుకుని పోషించాడు.

ఉదాత్తమైన యాత్రవృత్తం. ఉన్నతమైన పాత్రపోషణ దామర్చితమైన పద్నివేశాలు. నిండి అన్ని తరగతుల ప్రేక్షకులలో ఆనందింపచేసే చిత్రం "స్త్రీ" అనడంలో ఎటువంటి సందేహంలేదు.

ప్రథమ ప్రయత్నంగా ఇంత చక్కని చిత్రాన్ని అందించిన నిర్మాతలు శ్రీ ఎ. పూర్ణచంద్రరావు, శ్రీ ఎం. చంద్రశేఖర్‌లు అభినందనీయులు.

అయితే, ఒక ముఖ్యమైన విషయం ఏమిటంటే, చిన్న వయసులో కాలు జారితే ఎటువంటి విపరిణామాలు ఎర్పడుతాయో చక్కగా వివరించి చెప్పే ఈ చిత్రానికి "ఎ" సర్టిఫికెట్ యివ్వని పిల్లలు చూడకుండా చెయ్యడంలో సెన్సారువారి అభిప్రాయం ఏమిటో ఎంతకూ కొరుకుడుపడని విషయం.

—భరద్వాజ.

బనారసి బాబు

ఆరడి అసలు పేరు మోహన్. బనారెస్‌లో జేబుదొంగగా పేరుపొందినందున బనారసి బాబు అయ్యాడు. సేట్ కోహన్‌లాలా. ఇతడూ ఓలాగే వుంటాడు. కనక సేట్‌జీ డబ్బు కొట్టి లక్షలు దుర్వినియోగం చేసిన అతని మేనేజర్ కాకైన బనారసీ బాబు పాయం కోరాడు. సేట్‌ను లండన్‌పంపాడు. సేట్ భార్యను కాశ్మీర్ తీసుకుపొమ్మన్నాడు. తర్వాత చనిపోయిందనిచెప్పి ఆమె ఆస్తి 17 లక్షలు కాజేద్దామన్నాడు.

ఈ ఎత్తు ఎలా తారుమారయినదీ వాబు ప్రేయసి గులాబ్ తన భార్యే అనుకొన్నాడు సేట్. గులాబ్ సేట్ తన లవర్ అనుకొంది బాబు తన భర్తేనుకొంది సేట్ భార్య.

ఈ త్రిమోషా ఎలా పరిణమించింది. బనారసీ బాబుగా. కోటేశ్వరుడు సేట్‌గా దేవానంద్ ద్విపాత్రాభినయంతో పాటు రాధా యోగీశ్వరి. జీవన్. పద్మాలీ. ఐ. ఎస్. జోహార్ మున్నగువారు నటించిన అలంకార్ చిత్రవారి ఈస్మన్ కలర్ చిత్రం "బనారసి బాబు"లో చూడాలి. దర్శకుడు : శంకర్ ముఖర్జి. సంగీతం: కల్యాణ్‌జీ.

విజయవాడ నవరంగ్ (ఎ. సి.) శేషమహల్‌లోను. ఇతర కేంద్రాలలో శ్రీ వెంకటరమణా పిక్చర్స్ విడుదల చేశారు.

'రామరాజ్యం' లో ఎన్. వి. రంగారావు, చంద్రకళ, నూతన నటుడు శరత్‌బాబు

"దుల్లమ్మ కథ"లో శారద

చిత్రసమీక్ష : దేశోద్ధారకులు

మంగళగిరి జమీందార్ శ్రీ శ్రీ శ్రీ నిరివాడ శ్రీకృష్ణయాచేంద్రుడు వారు వ్రాయించిన వీలునామా ప్రకారం వారి నివాస భవనం దివాన్జీగారికి, స్థితిమంతులు ధర్మసంస్థలకు, పట్టమహిషులు అభిరాణాలు ఇలవేల్పులైన శ్రీ భద్రాచల శ్రీరామచంద్రుడికి చెందాలి. ఈ సంస్థల నిర్వహణభారం దివాన్జీగారిదే.

భద్రాచల దేవాలయం ధర్మకర్త ధర్మారావుగారు విలువైన ఆభరణాలు తీసుకొని పోలీసు బందోబస్తులో భద్రాచలం వెళుతుండగా కారు ప్రమాదంలోపడి మరణించాడు. ఆభరణాలు మాయమైనాయి.

20 ఏళ్ళు కాలచక్రంలో గిర్రున తిరిగిపోయాయి.

పై సంఘటన జరిగినవుడు పోలీసు సబ్ ఇన్‌స్పెక్టరుగావున్న ప్రభాకరరావు (ప్రభాకర్ రెడ్డి) ఇప్పుడు పోలీసు కమీషనరు. అనాడు దివాన్ రాజభూషణం ఇప్పుడు ప్రభాకరుడుగా చెలామణి అవుతున్న వారిగ్రామికవేత్త (నాగభూషణం). ఆ ఎస్టేటు డైరెక్టరు తాతారావు ప్రభాకరుగారి జనరల్ మేనేజరైనాడు.

ధర్మకర్త ధర్మారావుగారి కిద్దరు కుమారులు. పెద్దకొడుకు రాజారావు. రెండవవాడు గోపాలరావు విచిత్ర పరిస్థితులలో పోలీసు కమీషనర్ కుమార్తె రాధ (జాతిశ్రీ)తో పరిచయం కలిగింది. ఆ పరిచయం ప్రేమగా మారింది. పెద్దల అంగీకారంతో వివాహానికికూడా నిశ్చయమై కాంబినాలాలు లిసుకున్నాడు.

ప్రభాకరుడు ఏర్పాటుచేసిన విందులో రాజభూషణంగారి ఇష్టానికి అనుగుణంగా నడుచుకోడానికి నిరాకరించినందున రాజారావును ఆయన కుయుక్తులలో పైలుకు ఎంపుగలిగాడు.

ఏన్నడో జరిగిన అన్యాయంతో పాటు తండ్రి మృతికి కారకులెవరో తెలుసుకోవాలని గోపాలరావు ప్రయత్నించాడు. రాజభూషణాన్ని కలుసుకున్నాడు. రాజభూషణం తనకు ధర్మారావుగారి కుటుంబం అనేక విధాల ఋణపడిపుందన్నాడు. 20 ఎళ్ళక్రితం శ్రీరామచంద్రుడికు చెందవలసిన ఆభరణాలు అపహరించి ఆత్మహత్య చేసుకొన్నాడని వెల్లడించాడు.

ఈ సామరస్యపూర్వక సంభాషణ తండ్రి మరణానికి రాజభూషణమే కారణమైనా వుండవచ్చునని గోపాలరావు అనుమానించాడు.

నిజం తెలుసుకొనడానికి కమీషనర్‌గారి ఇంటికి వెళ్ళాడు.

గోపాలరావు అమెరికా పారిశ్రామిక వేత్త ట్రేన్‌గా అవతరించాడు. పరిగా అక్కడి నుంచే కథ ప్రారంభమౌతుంది.

గోపాగా శ్రీ ఎన్. టి. రామారావు అద్భుతంగా నటించారు. రాజభూషణంగా శ్రీ నాగభూషణం నటనను గురించి ప్రత్యేకంగా వ్రాయనక్కరలేదు.

రత్నా త్రైవరుగా పద్మనాభం చక్కని హాస్యం అందించాడు. కమీషనర్ కుమార్తె రాధగా జాతిశ్రీ. అమె అక్కగా పాపిత్రి, చిన్నాత్రైవరు భార్యగా సంధ్యారాణి నటించారు. జాతిశ్రీ నటన బాగుంది.

రాజనాల, అల్లు రామలింగయ్య. భూపాళ, సత్యనారాయణ కూడా చిత్రంలో ముఖ్యమైన పాత్రలు ధరించారు.

"మబ్బులు రెండూ ఢీకొటే అయితే పెదుపేవస్తుంది." "మడీ.తడీ.తడీ"., ఇది కాదు మా సంస్కృతి". "ఈ వీణకు కృతి లేదు" అన్న పాటలు బాగున్నాయి.

మహారథి జాన్సన్ మాటలు రసవంతంగా వున్నాయి. కె. వి. మహదేవన్ సంగీతం ఉల్లాసం కలిగిస్తున్నది. లక్ష్మీఛాయ. పద్మం. పద్మజన్నాల నృత్యాలు చిత్రానికి ప్రత్యేకాకర్షణ.

దీప్తి ఇంటర్నేషనల్ బ్యానర్ కింద శ్రీ యు. విశ్వేశ్వరరావు నిర్మించిన ఈ ఈస్ట్‌మన్ కలరు చిత్రానికి దర్శకుడు శ్రీ సి. ఎస్. రావు.

ఆంధ్రలో విజయాపిక్చర్స్‌వారు విడుదల చేసిన ఈ చిత్రం ఇప్పుడు విజయవాడ దుర్గాకళామందిరంలోను, ఇతర కేంద్రాలలోను విజయవంతంగా ప్రదర్శింపబడుతోంది

చిత్రజ్యోతి

"జీవితం" లో ఒక రసవత్తర సన్నివేశం

జీవితం చాలా పవిత్రమయింది. ప్రతి మనిషి తన జీవితం నిండుగా వుండాలని. పండు వెన్నెలలుగా హాయిగా వుండాలని కోరుకుంటాడు. కాని, అందరి కోరికలు అందిరావు. ముక్కుమూటిగా నడవాలన్న పక్కదారి పట్టించి మనిషిని తల్లక్రిందులు చేస్తుంది జీవితం.

అనాడు సుధ వచ్చిపోయిందని నమ్మి. నిన్ను పెళ్ళి చేసుకున్నాను. నమ్మి. సుధ వచ్చిపోయిందని నీతో చెప్పాను. అంతే గాని నిన్ను మోసంచేద్దామని కాదు. కాని, విధివశాత్తు అది అపార్థంగా మారిపోయింది. ఆ ఒక్క అపార్థమే నాచిత వెయ్యి అపార్థాలు అడించింది. ఇతరుల మనస్సు కష్టపెట్టడం ఇష్టంలేక నా మనస్సు నేనే వంచిందుకున్నాను. అనాడే విషం నీతో చెప్పినా — నువ్వు నమ్మేదానివా? సుధ మన అందరి మధ్య మన ఇంట్లో వుండటానికి అంగీకరించే దానివా? ఆ మాటకొస్తే ఏ స్త్రీ హృదయం ఒప్పుకోదు. ఏం పాపం ఎరుగని మాలతి, మధుర బ్రతుకు ఉజాడపాలు కాకుండా వుండాలంటే నేనేం చెయ్యాలి? అందరి జీవితాలు సుఖంగా కళకళలాడుతూ వుండాలి. అందుకు నేనేం చెయ్యాలి? మనిషి జీవితానికి విలువ పెంచేది విజయమే అయినా - ఆ జీవితం పిలువకోదానికి - మనిషి అపార్థం కూడా అడుతూ వుండాలేమో - దానికి ఒకటే మార్గం - నాటకం...నాటకం ఆడాలి..."

— ప్రతి మనిషి జీవితంలోను ఎప్పుడో ఒకప్పుడు అపార్థం చెయ్యక తప్పదు. అయితే, అపార్థం ఒక్కొక్కప్పుడు జీవితాన్ని నుడి గుండాలకి తోస్తుంది.

ప్రసాద్ - కమల - సుధల మధ్య జరిగిన సుడిగుండాల జీవితమే - శ్రీధర్ ప్రొడక్షన్స్‌వారి "జీవితం".

శ్రీ కె. ఎస్. ప్రకాశరావు దర్శకత్వంలో తయారవుతున్న ఈ చిత్రంలో ...శోభన్ బాబు, కాదు. జయంతి. కృష్ణంరాజు, నిర్మల ముఖ్య పాత్రలు ధరించారు.

మాటలు : చమిడిపాటి రాధాకృష్ణ. పాటలు: డాక్టర్ సి. నారాయణరెడ్డి కెమెరా: జి. సత్యనారాయణ, కూర్పు: బి. గోపాలరావు.

సంగీతం: రమేష్‌నాయుడు,దర్శకత్వం: కె. ఎస్. ప్రకాశరావు. నిర్మాతలు: సూర్యచంద్రరావు, గిరిబాబు.

రేపల్లె తాలూకాలో క్షామం అనివార్యం కాగల స్థితి

అభివృద్ధి పనుల అమలుకు అభ్యర్థన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

రేపల్లె, ఏప్రిల్ 5— గుంటూరు జిల్లా రేపల్లె తాలూకాలో కొన్ని వేలమంది వ్యవసాయ కూలీలు గ్రామగ్రామాన వున్నారు.

తాలూకాలో మూడుగు. పంట కాల్వలను మరమ్మతులు చేయకపోవటంతో ఈ సంవత్సరం దాళ్వాకు ప్రభుత్వం నీరు ఇవ్వలేదు.

ఇటీవలి ఆంధ్రోద్యమంలో ఉద్యోగులు సమ్మె చేసినందున అభివృద్ధి పనులను ప్రభుత్వం చేపట్టలేదు. ప్రభుత్వోద్యోగులు పనులకు హాజరవుతున్నా డబ్బు లేనే సాకుతో ప్రభుత్వం ఈ అభివృద్ధి పనులను చేపట్టలేదు.

కొన్ని లక్షల రూపాయలకు సంబంధించిన ఎస్టిమేట్లు సిద్ధంఅయి. ఇండర్లు పిలిచిన పనులు కూడా ఆగిపోయాయి.

దీనితో కొన్ని వేలమంది వ్యవసాయ కూలీలు తీవ్రమైన కడుద్యోగ సమస్యకు గురయారు.

అసలే ఆకాశాన్ని అంటుతున్న ధరలకు తోడు పనులు లేకపోవడంతో కొన్ని వేల కుటుంబాలవారు విపరీతమైన జీవన పరిస్థితిని ఎదుర్కొంటున్నారు.

ప్రతి పేద కుటుంబానికి పస్తులు' వుండడం సర్వసామాన్యమయినది.

తాలూకాలో రేపల్లె, పేడేరు, భట్టిప్రోలు అద్దేపల్లి, బలపరం. కనగాల. రజోలు, చెటుపల్లి. భూతపూడి. అచ్యుతపురం మొదలగు గ్రామాలలో వేలకొలది చేనేత కార్మికులు నేత వృత్తిమీద ఆధారపడి జీవిస్తున్నారు. ఇప్పుడు నూలు ధరలు విపరీతంగా పెరిగిపోయినవి. అంచేత నూలు సరఫరా లేక చేనేత పరిశ్రమ తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నది. కొద్ది వారాల కంటె పరిపడే నూలు లేదనుకొంటున్నారు.

ఈ కారణాలవలన ఇటు వ్యవసాయ కూలీలకు, అటు చేనేతపరిశ్రమికులకు రోజు గడవడమే తీవ్రమైన కిష్ట సమస్య అయినది.

ఇటీవలి తాలూకాలోని వ్యవసాయ కూలీలు జిల్లా మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ సెక్రటరీ శ్రీకొరటాల సత్యనారాయణ ఆధ్వర్యాన పెద్ద ఊరేగింపుపురిసి తాహసీల్దారుకు విజ్ఞాపనపత్రాన్ని సమర్పించారు.

అలాగే కానూరు మండలిసభ్యులు శ్రీ అర్జల కోటయ్య నాయకత్వాన రేపల్లె చేనేత కార్మికులు నూలు సరఫరా అవసరత గురించి మెమోరాండాన్ని సమర్పించారు.

సత్వరమే ప్రభుత్వం తాలూకాలోని అభివృద్ధి పతకాలకు గ్రాంట్లను విడుదలచేసి. నూలు సంబంధిత సహకార సంఘాలద్వారా కాని లేక ఏ ఇతర మార్గాలద్వారా కాని ఎక్కువ చేయకుంటే తాలూకాలో తీవ్రమైన క్షామం అనివార్యం అవుతుందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

జైఆంధ్ర కేంద్ర కార్యాచరణ సమితి

నేడే రాజమండ్రిలో సారథ్యసంఘ సమావేశం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

రాజమండ్రి, ఏప్రిల్ 5— జైఆంధ్ర కేంద్ర కార్యాచరణ సమితి ప్రసీడియం సద్యుడు. కన్వీనర్ శ్రీ గొతు లచ్చన్న మొన్న ఒక ప్రకటనచేస్తూ, ఏప్రిల్ ఆరవ తేదీ మధ్యాహ్నం మూడు గంటలకు ఇక్కడ నాళం చత్రంలో సమితి సారథ్యసంఘం సమావేశం జరుగుతుందని తెలియజేశారు. తగిన వ్యవధి లేనికారణంగా వ్యక్తిగతంగా నోటీసులు పంపలేకపోయినందుకు తన విచారాన్ని తెల్పుతూ ఈ సమావేశానికి సద్యులందరు హాజరుకావాలని శ్రీ లచ్చన్న కోరాడు.

సమితి కార్యదర్శి శ్రీ కొమరగిరి కృష్ణమోహనరావు మొన్న పత్రికా విలేకరులతో మాట్లాడుతూ జైఆంధ్ర రాష్ట్ర సదస్సు ప్రతినిధుల సమావేశాలు ఏప్రిల్ ఏడవ, ఎనిమిదవ తేదీలలో ఇక్కడ హిందూ సమాజ్ భవనంలో జరగగలవని తెలియజేశారు.

ఈ సదస్సుకు దాదాపు అయిదు వందల మంది మహిళా ప్రతినిధులు హాజరుకాగలరని భావిస్తున్నారు.

శ్రీ బి. వి. కి ఆహ్వానం

జైఆంధ్ర కేంద్ర కార్యాచరణ సమితి ప్రసీడియం సద్యుడు శ్రీ గొతు లచ్చన్న, సమితి ఉపాధ్యక్షుడు శ్రీ సుందర సత్యనారాయణతో కలిసి విజయవాడ నుంచి మొన్న ఇక్కడికిరాగానే ఎత్తికా విలేకరులతో మాట్లాడుతూ.తాను గుంటూరులో శ్రీ బి. వి. సుబ్బారెడ్డిని, శ్రీ చేబ్రోలు హనుమయ్యను కలుసుకొని మాట్లాడానని, రాజమండ్రిలో జరగనున్న జైఆంధ్ర రాష్ట్ర సదస్సుకు హాజరు కావలసిందిగా ఆ ఇద్దరు నాయకులను తాను ఆహ్వానించానని,అయితే కోయిలకుంట్లలో, హైదరాబాద్‌లో కొన్ని కార్యక్రమాలకు హాజరు కావడానికి తాము అంగీకరించి వున్నందున రాజమండ్రి సదస్సుకు తాము హాజరు కాలేమని వారు తమతో చెప్పారని శ్రీ లచ్చన్న వెల్లడించాడు.

వెంటనే నిర్బంధితుల విడుదల

రాష్ట్ర గవర్నర్‌కు శ్రీ పాపిరెడ్డి ప్రభృతుల మెమొరాండం

హైదరాబాద్, ఏప్రిల్ 5—పార్లమెంటు సద్యులు శ్రీ వి. పాపిరెడ్డి. కావనసద్యులు శ్రీ శ్రీనివాసులరెడ్డి,శ్రీ శ్రీరాములుతోపాటు అరుగురు సద్యులుగల ఆంధ్రప్రాంతం ప్రతినిధివర్గం రాష్ట్ర గవర్నర్ శ్రీ బందూభాయ్ దేశాయ్‌ను కలుసుకుని వివిధ సమస్యలపై అయిదు మెమొరాండంలు సమర్పించారు.

ప్రత్యేకాంధ్ర ఉద్యమం సందర్భంలో అంతరంగిక నిర్బంధ చట్టం క్రింద నిర్బంధింపబడినవారిని అందరిని విడుదల చేయాలని, వారిపై క్రిమినల్ కేసులను ఉపసంహరించుకోవాలని, మార్చి 19 సంఘటనలపై న్యాయవిచారణ జరుగుతున్నందున కడపజిల్లా అధికారులను బదిలీ చేయాలని, గెజిటెడ్ అధికారుల సమ్మె కాలాన్ని సెలవుగా పరిగణించాలని, సి. ఆర్. పి. సి ఉపసంహరించాలని, రాయలసీమ సి.ఆర్.పి. అత్యాచారాలపై సర్వాంగ జరిపించాలని, గుంటూరులో శ్రీ సత్యనారాయణరాజు హత్యపై విచారణ జరిపించాలని ఈ ప్రతినిధి వర్గం వారు మెమొరాండంలో కోరారు.

ఎరువులు, కిరోసిన్, డీజిల్ ఆయిల్, సిమెంట్, ఇతర నిత్యావసర వస్తువుల కొరతను వెంటనే పరిష్కరించాలని వీరు విజ్ఞప్తి చేశారు.

మరిన్ని రేషన్ షాపుల్స్ ఏర్పాటు చేయడంద్వారా విద్యుత్ కొరతను అధిగమించడానికి చర్యలు గైకొనాలని కోరారు.

వారాడు విద్యార్థుల అవసరతకు కేసును కేంద్ర నేర పరిశోధకశాలకు అప్పగించాలని మాచించారు.

తిరుపతి దేవస్థానం కళాశాలలు

ఏప్రిల్ 9 నుంచి ప్రారంభం

తిరుపతి, ఏప్రిల్ 5— తిరుపతి ఎస్. వి. ఆర్ట్స్ కళాశాల. పాడుం కళాశాల. జూనియర్ కళాశాలను ఏప్రిల్ 9 వ తేదీనుంచి తిరిగి తెరుస్తున్నట్టు తిరుమల. తిరుపతి దేవస్థానాల కార్యనిర్వాహక అధికారి శ్రీ ఎస్. వి. సుబ్రహ్మణ్యం ఒక పత్రికా ప్రకటనలో తెలియజేశారు.

పద్మావతి స్త్రీల కళాశాలను మార్చి 12వ తేదీన, గోవిందరాజ కళాశాలను మార్చి 25 వ తేదీన తెరవడం జరిగింది. అయితే ఇంతవరకు విద్యార్థులు తరగతులకు హాజరు కావడం లేదు. ఓరియంటల్ కళాశాల విద్యార్థులు మాత్రం హాజరు అవుతున్నారు.

ఆంధ్రోద్యమంలో మహిళల రోజువారీ కార్యక్రమాలు

విజయవాడ సదస్సు తీర్మానాల వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

ఒంగోలు, ఏప్రిల్ 5— ఒకటవ తేదీన విజయవాడలో జరిగిన ఆంధ్రమహిళా మహాసభ ద్వితీయ సదస్సు ఈ కింది రోజువారీ కార్యక్రమాలను పెర్కొనుచూ తీర్మానించినట్లు ఆంధ్ర మహిళా కేంద్ర కార్యాచరణసమితి అధ్యక్షులు డాక్టర్ శ్రీమతి వి. రిల్లీసుందరం వెల్లడించారు ప్రకటన చేస్తూ ఈ కింది విధంగా వివరించారు :

"ఆదివారం : విరామం.

సోమవారం : ఓటరులో, వాడలో ప్రత్యేక రాష్ట్రం అవసరాన్ని తెలియ చేయాలి.

మంగళవారం : ప్రక్క గ్రామాలకు వెళ్ళి ప్రత్యేకరాష్ట్ర సాధనకుకృషిచేయాలి.

బుధవారం : విద్య పేరకణ.

గురువారం : సద్యులను సమీకరించాలి. ఒక్కొక్కరు సంవత్సరానికి రూపాయి లేక నెలకు ఐదు పైసలను చెల్లించి సద్యులుగా చేరవచ్చు.

శుక్రవారం: మహిళా దినోత్సవాన్ని ఆచరించడం. సరదా జరిపి. చర్చలుచేపి. తీర్మానాలను ఆమోదించి. కార్యక్రమాలను చేపట్టడం.

శనివారం: భజనలు. పూజలు. ప్రార్థనలు. నామజపాలు నిరాహారదీక్షలు జరపాలి.

ఈ కార్యక్రమాన్ని కాంతియుతంగా, శక్తిమంతంగా, జయప్రదంగా ప్రత్యేక [illegible] చేసి [illegible] మనవి చేస్తున్నాము.

ఆంధ్ర మహిళా మహాసభ ద్వితీయ సదస్సు జయప్రదంచేసిన ప్రతి వ్యక్తికి. ముఖ్యంగా ఓపికమైన కృషి చేసిన శ్రీ త్రిపురనేని రామప్రసాదరావుగారికి ప్రత్యేకంగా మా అభినందనలు."

అమిత
5 ప్రీరియల్సు, 20 వికోనకర్షికలు. ఎక్షీకరణలు, విజ్ఞానవిషయాలతో నిండుచున్న ఖరీదైన అమిత పత్రికను మీ ఏజెంటువద్ద పొందండి, లేనట్లు ఏజెంట్లు కావాలి-అమిత, ఏలూరు 2 AP

విశాఖపట్టణం పోర్టు ట్రస్టు టెండరు నోటీసు

"కంటిన్యూయస్ బెల్టు పారలల్‌గావున్న రాక్ డ్రిల్స్ సప్లయిచేయడం 6/10 ఉన్న లిఫ్టింగ్ ఎలక్ట్రికల్ క్రేనులు క్రేన్ ట్రాక్ ఏర్పాటు "ఎలివేటరు అండ్ కన్వేయర్ కాంట్రాక్టర్లనుంచి నిర్ణీత ఫారములో సీలువేసిన టెండర్లు కోరబడుతున్నవి. టెండర్లు చేరే తేదీ 1.06.000/—. టెండర్లు చేరే ఇంజనీర్. విశాఖపట్టణము పోర్టు ట్రస్టు వారికి 18-4-1978 నాడు మధ్యాహ్నం గం. 3-00వరకు తీసుకోబడును. తిరిగి అదే రోజు మధ్యాహ్నం గం. 3-05 లకు అన్నిటికి హాజరు అయిన టెండరుదార్ల సమక్షములో తెరవబడును.

2. టెండరు ఫారముల సెటు ఒకటికి రు. 10/- (పదిరూపాయలు రూపాయలు మాత్రంలో నగదుగా పైనాయిన్ అడ్వాన్సు అండ్ అదే అప్లికేబ్లే అవిసెసు. విశాఖపట్టణం పోర్టుట్రస్టు రెవిన్యూఅకౌంట్స్ సెక్షన్ వారికి చెల్లించి అవిసు పనిచేయు ఏ రోజుల్లో రెండు పారములు మరియు స్పెసిఫికేషన్ పొందవచ్చును. పైనాన్షియల్ అడ్వాయిజర్ అండ్ చీఫ్ అకౌంట్స్ ఆఫీసర్ నుండి పొందిన నమూనాలు—టెండరు పారములు పనికిరాకపోతే ఇంజనీరు. విశాఖపట్టణం పోర్టుట్రస్టు వారికి దాఖలు చేయబడు ఫారములో వాటి ఖరీదు వసూలు చేయబడును. పరిపాలన (i) ఏ పనికొరకు సొమ్ము డిపాజిట్ చేయబడుతున్నదో ఆ పనికొరకు పేరు (ii) టెండరు స్వీకరించుకొన్న కంట్రాక్టు పేరు మరియు (iii) అందించిన అడ్రసు వివరముగా వ్రాయబడలయును.

3. టెండరు ఫారములు ఖరీదు మరియు అర్హతద్వారా పంపినచో టెండరు ఫారములు ఏ పనికొరకు కొనబడినవి అ పని పేరు మనీఆర్డరు కూపన్ పై వివరంగా వ్రాయబడలయును. పూర్తి వివరములు ఇవ్వబడినవో టెండరు ఫారములు ఇవ్వబడును. అందుకు పోర్టు ట్రస్టు బాధ్యత వహించదు.

4. టెండరు పెట్టదలచుకొన్న టెండరుదారులు గత మూడు సంవత్సరములలో రు. 1,97,000 ల విలువగల తత్సమ పనులు పూర్తిచేసినట్లుగా ఆధారము దాఖలు చేయవలయును. ఈ సమాచారము టెండరు ఫారము కొరకు పెట్టుకొనే దరఖాస్తులతోపాటు పంపవలెను. అట్లు పంపనట్లయితే టెండరు పేర్లు ఇవ్వబడవు చెల్లించిన సొమ్ము వాపసు చేయబడదు.

5. పై వాటికి సంబంధంలేకుండానూ ఎటువంటి కారణము చూపకుండానే ఎవరి టెండరు ఫారములు ఇవ్వబడకపోవచ్చును అభిప్రాయము కలదు.

చీఫ్ ఇంజనీర్.

Printed and Published by K. L. N. Prasad at Andhra Printers Ltd. Vijayawada-10
Editor : Narla Venkateswara Rao

షెడ్యూల్ కులాల హాస్టల్ విద్యార్థులకు దుస్తుల జతలు

నిజామాబాద్ జిల్లాపరిషత్ సంజూరు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

నిజామాబాద్, ఏప్రిల్ 5— నిజామాబాద్ జిల్లా పరిషత్ స్థాయీసంఘం కడచిన వారం జిల్లా కలెక్టరు శ్రీ ఎస్. కె. సుయా అధ్యక్షతన సమావేశమై. పెనుకబడిన తరగతుల విద్యార్థులకు 7,500 రూపాయలు మంజూరుచేసింది. పిరిగ సాంఘిక సంక్షేమ హాస్టళ్ళు. ఇతర హాస్టళ్ళలో వుండే పెనుకబడిన తరగతుల విద్యార్థులకు ఈ ధనంతో జతదుస్తులు కొనుగోలుచేస్తారు.

విద్యాసంవత్సరం వస్తువుల ధరలు పెరిగినందువల్ల నెలకు ఒక విద్యార్థికి ఇచ్చే బోర్డింగ్ గ్రాంటును 23 రూపాయలనుంచి 50 రూపాయలకు పెంచాలని ప్రభుత్వాన్ని కోరడానికి స్థాయీసంఘం తీర్మానించింది.

పరకాల జూనియర్ కాలేజి వార్షికోత్సవం

పరకాల, ఏప్రిల్ 5— వరంగల్‌జిల్లా పరకాల జూనియర్ కాలేజి వార్షికోత్సవం మొన్న జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ బోర్నపల్లి జనార్దనరెడ్డి అధ్యక్షతన జరిగింది.

ముఖ్యఅతిథి పాల్గొన్న హనుమకొండ సి. టి. సెంటర్ ప్రొఫెసరు శ్రీ కె. సత్యనారాయణసింగ్ విద్యార్థులు చదువులపై శ్రద్ధ చూపవలదని విజ్ఞప్తి చేశారు.

విద్యార్థిసంఘం అధ్యక్షులు శ్రీ గుడూరు ప్రభాకర్ స్వాగతం పలికారు. ప్రిన్సిపాల్ శ్రీ అనుమల కృష్ణమూర్తి మాట్లాడిన పిదప శ్రీ పి. చేరాలు కృతజ్ఞతలను తెలియచేశారు.

తాడేపల్లిగూడెం సబ్‌జైలునుంచి ఖైదీ పరారీ

తాడేపల్లిగూడెం, ఏప్రిల్ 5— మందలపల్లి హత్యకేసులో బందీకుడుగా వుండి విచారణకై పిర్యాదులో వున్న రామకృష్ణం రాజు అన్న ఖైదీ స్థానిక సబ్ జైలునుంచి పరారీ అయ్యాడు. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ఈ సందర్భంగా హెడ్ కానిస్టేబిల్, ఇద్దరు కానిస్టేబిల్సు గార్డుడ్యూటీ పస్పెండ్ అయ్యారు.

మైకా కాగితం తయారీ పరిశ్రమ స్థాపనావశ్యకత

—గూడూరు సభలో సూచన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

గూడూరు, ఏప్రిల్ 5— నెల్లూరు జిల్లా మైకాగనుల భద్రత అభివృద్ధి సంవత్సరం కార్యక్రమం మేరకు [illegible]న్న రాష్ట్ర ఇన్వెస్టిగేటింగ్ కంపెనీ ఆవరణంలో ఆంధ్రప్రదేశ్ మైన్ ఏజెంట్లు, మైన్ మేనేజర్ల సంఘం ప్రెసిడెంటు శ్రీ కె. హెచ్. ప్రసాదరావు అధ్యక్షతన మైకాగనుల సాంకేతిక నిపుణుల సమావేశ

పటమట శ్రీమురళీమహల్‌లో రేఖా ఫిలిం ఇంటర్నేషనల్ వారి

36 ఆజన్మ బ్రహ్మచారి

36 వసంతాలు

కడుపుబ్బ నవ్వాలంటే.... పద్మనాభం నమస్కరించండి 1000 నవ్వుల హాస్యచిత్రం చూడండి!

నిర్మాత: బి.పురుషోత్తం
స్క్రీన్‌ప్లే-దర్శకత్వం: పద్మనాభం
లక్ష్మీ పిక్చర్స్

"జగతి మారినా! ప్రగతి మీరినా!!
ఏమున్నది గర్వకారణం!
పదవి కోసం పదవి కోసం సాగుతున్నది మారణం
స్వార్థపరులకూ, స్వాతంత్ర్యప్రియులకూ జరిగిన సంఘర్షణను చిత్రీకరించిన ప్రభావాన్విత చిత్రం. ఈ చిత్రం అమరవీరుల ఆత్మశాంతికి అంకితం! ఇది సాధారణ చలన చిత్రంకాదు గుంచలన చిత్రం!

ఏప్రిల్

II

నిదుదల!

ఒకనాడు నాదమునాకు!

స్టార్ ఒకటికి (PARTY)
సినిమా స్టార్స్ పాత్రధారులతో హాస్యజల్లు మాత్రమే
దర్శకత్వం: వెనియస్. కుటుంబరావు
నిర్మాత: పై.వి.రావ్
పూర్ణా ఫిల్మ్స్

స్టార్ & కలర్ PARTY

విపణి వీధి

విజయవాడ బులియన్ మార్కెట్

విజయవాడ, ఏప్రిల్ 5—

పెండి 1 కి. గ్రా.	610_00
పెండి 10 గ్రా.	6_10

కొబ్బరి కాయలు (1000)

విజయవాడలో	640_00
పాలకొల్లులో	620_00
అమలాపురంలో	600_00
అక్కిబ్బు 100 కి. గ్రా	115_00
నెండ్లు	139_00

అపరాలు

కందులు	165_00
మినుములు	186_00
పెసలు	205_00
శనగలు	140_00
పేరుశనగ నూనె	640_00
రవియాలు	225_00

మద్రాసు మార్కెట్టు

(ఓపెనింగ్)

మద్రాసు, ఏప్రిల్ 5—

పేరుశనగపప్పు	235_00
పేరుశనగనూనె	588_00
పేరుశనగపిండి	70_00
ఆముదంనూనె	455_00

కీ॥ శే॥ తూమాటి గాంధి చౌదరిగారు

(మేనేజరు, గోల్డెన్ టుబాకో కంపెనీ గుంటూరు)

30-3-73 న మరణించిరి

పెద్దకర్మ గుంటూరులో 9-4-73 న జరుగును

వారి ఆత్మకు శాంతిగోరు

శ్రీమతి తూమాటి కమలమ్మ (భార్య)
శ్రీ లగంసాని లింగయ్య (మామ)
శ్రీమతి " లక్ష్మమ్మ (అత)
శ్రీ నల్లూరి అంజయ్యనాయుడు MA·L·LB·
శ్రీమతి " వసుంధర.
డాక్టరు వానిరెడ్డి భరతరావు, M·B·B·S·
శ్రీమతి " నాగలక్ష్మి B·A·

తెలుగు గ్రామీణ జీవిత ప్రతిబింబం! తప్పక చూడండి!

రామవిజేతా ఫిల్మ్స్

రామరాజ్యం

స్క్రీన్‌ప్లే దర్శకత్వం
కె.బాబూరావు • కె.ఏ.ప్రభాకర్
నిర్మాత
లక్ష్మీఫిల్మ్స్
LAKSHMI PUBS

శ్రీకాకళం

శ్రీకాకళం, ఏప్రిల్ 5— శ్రీకాకుళం తాలూకా, పెద్దకొట్ట గ్రామంలో ఏప్రిల్ రెండవ తేదీన సంభవించిన అగ్నిప్రమాదంలో 13 ఇళ్ళు కాలిపోయాయి. నష్టం 3 805 రూపాయలు వుండవచ్చునని అంచనా. నందు సహాయం కింద జిల్లా కలెక్టర్ వెంటనే 1020 రూపాయలు మంజూరు చేశారు.

బొబ్బిలి తాలూకా రామవరం గ్రామంలో మార్చి 20 వ తేదీన జరిగిన అగ్నిప్రమాదంలో 82 ఇళ్ళు, తొమ్మిది ఎకపుం పాకలు భస్మమయ్యాయి. నష్టం 21 వేల రూపాయలు వుండవచ్చునని అంచనా. బొబ్బిలి తహసీల్దారు బాధితులకు ఆహారం మొదలైన ఏర్పాట్లు చేసి. జిల్లా కలెక్టర్ మంజూరు చేసిన 8,200 రూపాయలు పంచిపెట్టారు.

శ్రీకాశవాణి

శనివారం, ఏప్రిల్ 7

విజయవాడ

ఉ॥ 7_15 పాంపెర్లి: ఉగాది అలాడు: నాటిక రచన: నండూరి సుబ్బారావు 8_20 ఎం. రామలక్ష్మి రంగనాదం: వీణ మా॥ 11_45 చిత్రరంగజి. 12_05 ఎం. బాలముకృష్ణ సా॥ 8_00 యువధారతి: ఫిల్; గేయాలు కదంబ కార్యక్రమం: సమర్పణ. నందం రామారావు బృందం 9_15 నాటిక

హైదరాబాద్-ఎ

ఉ 7_15 జయలక్ష్మి బాలసుందరం 7_40 ప్రాంతీయ వార్తలు 7_45 చిత్రసీమ. మా॥ 2_30 బాలానందం: వీణకర: ఎం.జె. రావు. సా॥ 5_30 లలిత సంగీతం. 7_45 వారావాహిని 8_00 మీద కోరినపాటలు. 8_30 ఆంగ్లంలో ప్రసంగం 8_45 ప్రపంచ ఆరోగ్య దినం: ప్రసంగం. 9_15 ఉద్యోగాలు అమ్మబడును: నాటిక రచన: పి.డి.జి.జి.మూర్తి. 9_30 అఖిల భారత సంగీత కార్యక్రమం: అలీ అక్బర్‌ఖాన్. సరోద్.

హైదరాబాద్—బి

ఉ॥ 7_05 లలిత సంగీతం. 7_50 విశ్వవిద్యాలయం విద్యార్థులకు. 8_10 చిత్రసీమ. 8_20 సాహిత్య సంగీతం 9_00 పండిట్ రవిశంకర్, ఉస్తాద్ అలీ అక్బర్‌ఖాన్. సితార్. సరోద్ మా॥ 1_45 అలీ హుస్సేన్. బృందం: షెహనాయ్ సా॥ 5_30 కర్ణాటక సంగీతం 5_45 చిత్రసీమ 7_25 క్రీడాభిరామం 7_40 సాహిత్య పరిషత్తు 8_04 కమల్‌సింగ్. విసార్ హుస్సేన్‌ఖాన్. 8_25 ప్రాదేశిక సంగీత్. 9_30 డి.వి. పలుస్కర్.

మద్రాస్ — ఎ

ఉ॥ 7_45 పాతకాలం పి. పాన్నమ్మాళ్ బి. విజయేశ్వరరావు వయొలిన్ పి.వి. అలిలేశ్వరన్: మృదంగం. 9_04 చిత్రగానం. మా॥ 12_04 కె. వత్సల 12_50 గీత మంజరి. 1_04 ఎస్. కృష్ణమూర్తి తంబిరాన్. 3_30 రంగప్ప: వేణువు. 4_45 ఎస్. వెంకట్రామన్: వీణ. 5_04 రాజం పుష్పవనం: గాత్రం.

మద్రాస్ - బి

ఉ॥ 7_45 హిందూస్థానీ సంగీతం సా॥ 6_30 తమిళం 9_15 స్పాట్‌లైట్. 9_30 పాశ్చాత్య సంగీతం.

పూరి, కలకత్తా, గయ, కాశీ, ప్రయాగ, అయోధ్య, హరిద్వార్, ఋషికేశ్, ఢిల్లీ, మథుర, ఆగ్రా, వాకిక్, బొంబాయి, పండరీ, హైదరాబాద్, విజయనగరంతో సహా.

4-5-73 తేదీ విజయనగరం నుండి స్పెషలు రైలు క్యారేజీలు బయలుదేరుచున్నవి.

36 రో॥ సంపూర్ణ ఉత్తరదేశ యాత్రలు

2 పూట భోజనము. 3వ తరగతి టిక్కెట్టు 18 రు. 450/- స్లీపరు బెర్తు రు 575/-.

బదరీ యాత్రకు రు. 75/-, కేదార్ యాత్రకు రు. 50/-, నేపాల్ యాత్రకు రు. 100/- అదనముగా కట్టవలయును.

టిక్కెట్టు 18 రు. 75/- అడ్వాన్సు కట్టవలెను.
కార్డు టిక్కెట్టు మాత్రమే కలదు.

నారాయణశెట్టిబాబు, శ్రీ కన్యకాపరమేశ్వరి యాత్రా సర్వీసు, విజయనగరం-1, (విశాఖ జిల్లా) ఫోన్: 235.

విజయవాడ-నవరంగ్ A.C
శేషమహల్ A.C
వైజాగ్- జగదాంబ రంగ్ A.C
గుంటూరు-రంగమహల్
నాజ్ అప్సర A.C

నేడే విడుదల! ఉదయం ఆటతో ప్రారంభం!

దేవానంద్ ద్విపాత్రాభినయంతో
రాజశ్రీ యోగితాబాలి జీవన్
నవరసాల నవ్వుల!

అలంకార్ చిత్రవారి

బనారసీ బాబు

సంగీతం: కళ్యాణ్‌జీ ఆనంద్‌జీ
శ్రీ వెంకటరమణా లిమిటెడ్
నిర్మాత: శ్రీరామభద్రారావు

3వ,వారం;3వ,వారం;3వ,వారం;3వ,వారం;3వ,వారం;3వ,వారం;3వ,వారం;3వ,వారం;3వ,వారం

"ఎవర్ని నీతా తిడుతున్నావ్! దేవుడ్నా! పిచ్చిదానా! ఆయన మాత్రం ఏం చేస్తాడే! నిన్నూ నన్నూ చూడ్డానికి నీ కోడుకే తీరిక లేదు! అటువంటప్పుడు ఈ లోకంలో ఎందరో మనలాంటి తల్లిదండ్రులు ఉన్నారు! వారందర్నీ చూడ్డానికి పాపం— ఆ దేవుడికి మాత్రం ఎక్కడుంటుందే తీరిక!"



ప్రతాప్ ఆర్ట్ ప్రొడక్షన్స్

తాత-మనవడు

నిర్మాత: కె.రాఘవ; కథ-మాటలు-స్క్రీన్‌ప్లే-దర్శకత్వం: దాసరి నారాయణరావు
సంగీతం: రమేష్ నాయుడు

ఆంధ్ర: తారకరామ బిలీజ్
రీడేడ్: నవభారత్; నైజాం: శ్రీతారకరామ
తూర్పుగోదావరి జిల్లా, హక్కుదారులు:
శ్రీలక్ష్మీగణపతి పిక్చర్స్ [తారకరామద్వారా]
శ్రీకాకుళం, విశాఖపట్నం హక్కుదారులు:
శ్రీలక్ష్మీనృసింహ పిక్చర్స్ [తారకరామ ద్వారా]

THARAKARAMA

3వ,వారం;3వ,వారం;3వ,వారం;3వ,వారం;3వ,వారం;3వ,వారం;3వ,వారం;3వ,వారం;3వ,వారం